శుభోదయం!
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 321, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 02 - ఫిబ్రవరి - 2025

# ఏపీలో పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు



అమరావతి : ఏపీ రాష్ట్రంలో నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెరగనుండటంతో.. గత రెండు రోజుల పాటు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ధరలు పెరగకముందే తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. దీంతో కొన్నిచోట్ల సర్వర్లు మొరాయించాయి. దీంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యమైంది. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 10 గంటల వరకు రిజిస్ట్రేషన్లు చేపట్టారు అధికారులు. ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ మిగతా..2లో

# నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే... పలు రికార్డులు నమోదు




- 75 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- 2024లో ఎన్నికలకు ముందు 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు
- సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం రికార్డు కూడా నిర్మలా సీతారామన్‌దే

## కేంద్ర బడ్జెట్...

# కమాండ్ కంట్రోల్ రూంలో రేవంత్ రెడ్డి కీలక భేటీ

## నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం

- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిందేమిటి? ఇచ్చిందేమిటంటూ ముఖ్యమంత్రి అసంతృప్తి
- బడ్జెట్‌పై శ్రీధర్ బాబు అసహనం



హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం... మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ, ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు.

బడ్జెట్‌పై శ్రీధర్ బాబు

దేశ జీడీపీలో ఎక్కువ భాగం తెలంగాణదే అయినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. పక్క రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు నిధులు ఎందుకు ఇచ్చారనే ఆలోచన తెలంగాణ ప్రజల్లో కలగకుండా ఉండాలంటే, ఇక్కడి బీజేపీ నాయకులు నిధులు తీసుకురావాలని ఆయన అన్నారు.

## కేంద్ర బడ్జెట్లో ఏపీని దారుణమైన రీతిలో విస్మరించారు: జైరాం రమేశ్



- కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన జైరాం రమేశ్
- బీహార్ లో ఎన్నికలు ఉండడంతో వరాలు ప్రకటించారని ఆరోపణ
- ఏపీని ఎందుకు పట్టించుకోలేదంటూ ప్రశ్న

## రక్షణ రంగానికి రూ. 6.81 లక్షల కోట్లు.. గతేడాది కంటే ఎంత పెరిగిందంటే?



న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రెండో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.6.81 లక్షల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే రక్షణ రంగ కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. మిగతా..2లో

## ఘనంగా అరకు ఉత్సవ్.. పాట పాడిన కలెక్టర్ అభిషేక్.. డ్యాన్స్‌తో అదరగొట్టిన మరో ఐఏఎస్ అధికారి!




- అరకులోయలో 'చలి ఉత్సవ్-25' 'నీలి నీలి ఆకాశం' పాట పాడి అలరించిన ఐఏఎస్ అధికారి అభిషేక్
- డ్యాన్స్‌తో అదరగొట్టిన కలెక్టర్ దినేశ్‌కుమార్

# హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది: సీఎం చంద్రబాబు

- అన్నమయ్య జిల్లాలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- మోటకట్ల గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ
- లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోల అందజేత
- ప్రజావేదిక సభలో ప్రసంగం



ఏపీ ముఖ్యమంత్రి ఇవాళ అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిగతా..2లో

## వేతన జీవుల ఖాతాల్లో కోతలు, వాతల్లేవ్.. రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్: బండి సంజయ్



2లో

- వేతన జీవుల బంగారు భవితకు ప్రణాళికలు మాత్రమే ఉంటాయన్న బండి సంజయ్
- ఇది పద్దు మాత్రమే కాదు... ప్రతి కుటుంబంలో సంతోషాల పొద్దు అని కితాబు
- దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసేలా బడ్జెట్ ఉందని వెల్లడి

## కేంద్ర బడ్జెట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు రియాక్షన్.. ఏమన్నారంటే?



- కేంద్ర బడ్జెట్ 2025-26 పై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.
- వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం
- పార్లమెంటులో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం
- ఇది ప్రగతిశీల, ప్రజా బడ్జెట్ అని చంద్రబాబు కితాబు
- ఈ బడ్జెట్ ను తాను స్వాగతిస్తున్నానని వెల్లడి

## ఆందోళనలు చేయాల్సింది మా వాళ్లే: సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు




- విద్యావ్యవస్థను విధ్వంసం చేసి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారన్న సోమిరెడ్డి
- వైసీపీ పాలనలో విద్యా రంగాన్ని ఎంత దిగజార్చారో అసర్ నివేదిక చెబుతోందన్న సోమిరెడ్డి
- పింక్ డైమండ్ అని కూసిన రోజే విజయసాయిరెడ్డిని ఎత్తి బొక్కలో వేయాల్సిందన్న సోమిరెడ్డి
- పుంగనూరు నుంచి విశాఖ వరకూ ఎక్కడ చూసినా అక్రమాలు, అరాచకాలేనని సోమిరెడ్డి ఆరోపణ

## గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం... రేవంత్ రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి



2లో

- ఆసుపత్రి నిర్మాణంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారన్న రాజాసింగ్
- పాత ఆసుపత్రి వద్దే భవన నిర్మాణానికి తగిన స్థలం ఉందన్న రాజాసింగ్
- కొత్త ఆసుపత్రి నిర్మాణాన్ని మైదానం చుట్టుపక్కల వారు వ్యతిరేకిస్తున్నారని వెల్లడి

హైదరాబాద్ : గోషామహల్ నియోజకవర్గంలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తే ఇబ్బందులు కలుగుతాయని నియోజకవర్గ ప్రజలు మిగతా..2లో

# కెసిఆర్ అసెంబ్లీకి రా.. నువ్వో.. నేనో తేల్చుకుందాం

## నువ్వు బలంగా కొట్టుడుకాదు.. సక్రమంగా నిలబడడంనేర్చుకో..

- ఫామ్‌హౌస్‌లో ఉండి స్టోరీలు చెప్పడం కాదు
- ఏ తండాలో, ఏ గూడెంలో ఎంత రుణమాఫీ చేశామో చూపిస్తాం
- కెసిఆర్ రద్దైన వెయ్యి రూపాయల నోట్‌లాంటోడు
- బిఆర్ఎస్ ఎగవేసిన రైతుబంధును మేమే జమ చేశాం
- కెసిఆర్ చేసిన రుణమాఫీ మిత్తికే సరిపోలేదు
- నువ్వు పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలు..మేము పది నెలల్లోనే ఇచ్చాం



హైదరాబాద్ : కెసిఆర్ బలంగా కొట్టడం కాదు, ముందు సరిగ్గా నిలబడడం నేర్చుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి ఎ ద్దేవా చేశారు. అసలు కెసిఆర్ ఊగుతున్నావా, తూలుతున్నావా అని సి ఎం రేవంత్ అన్నారు. నాకు, కెసిఆర్‌కు పోల్ పెడితే (సోషల్‌మీడియా) లో ఆయనకే ఎక్కువ ఓట్లు వచ్చాయంటా. సల్మాన్‌ఖాన్, రాఖీ సావంత్ కు పోల్ పెడితే రాఖీకే ఎక్కువ ఓట్లు వస్తాయి.

# ఏపీలో పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు

మొదటి పేజి తరువాయి

విలువలు పెంచుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద కొనుగోలుదారుల రద్దీ కొనసాగుతోంది.

గురువారం ఒక్క రోజే 14,250 రిజిస్ట్రేషన్లు నమోదు:

గడిచిన రెండు రోజుల్లో సాధారణం కంటే రెట్టింపు స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ పెరిగింది. గురువారం ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 14,250 రిజిస్ట్రేషన్లు జరిగినట్టు తెలుస్తోంది. ఒక్కరోజులోనే ప్రభుత్వానికి రూ. 107 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. శుక్రవారం కూడా అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరిగినట్టు పరిస్థితిని బట్టి అర్థమవుతోంది. మామూలుగా అయితే ప్రతి రోజు సగటున 7 వేల నుంచి 8 వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. దీని వల్ల రూ.25-30 కోట్ల వరకు ఆదాయం వస్తుంటుంది. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 1184, ఎన్టీఆర్ జిల్లాలో 946, ప్రకాశం జిల్లాలో 944 రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఇక అత్యల్పంగా అల్లూరి జిల్లాలో ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగని పరిస్థితి ఉంది. గత మూడ్రోజుల నుంచి 150 నుంచి 170 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో సర్వర్లు సైతం మొరాయించాయి. ఇటు గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రాష్ట్రంలో ఎక్కడాలేని రద్దీ కనిపిస్తోంది. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నారు. ఛార్జీల పెంపు సాధారణంగా 15 నుంచి 20 శాతం మధ్య ఉంటుంది. గతంలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు శాస్త్రీయ పద్ధతిలో చేయలేదని, దీని కారణంగా చాలా చోట్ల భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయించింది.

# నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే... పలు రికార్డులు నమోదు

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈరోజు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. నిర్మలా సీతారామన్ ఈసారి కేవలం 75 నిమిషాల బడ్జెట్ ప్రసంగం మాత్రమే చేశారు. గతంలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన వారి జాబితాలో నిర్మలా సీతారామన్ కూడా ఉన్నారు. కానీ ఈసారి ఒక గంటా 15 నిమిషాలు మాత్రమే బడ్జెట్ ప్రసంగం చేశారు. నిర్మలా సీతారామన్‌కు ఇది రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగం. ఇంతకుముందు, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇక, నేటి బడ్జెట్ ప్రసంగం ద్వారా నిర్మలా సీతారామన్ పలు రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధికసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. 2020లో నిర్మలా సీతారామన్ 2 గంటల 40 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. బడ్జెట్ చరిత్రలో ఇది సుదీర్ఘ ప్రసంగం. నిర్మలా సీతారామన్ 2019లో 137 నిమిషాలు, 2020లో 160 నిమిషాలు, 2021లో 110 నిమిషాలు, 2022లో 93 నిమిషాలు, 2023లో 87 నిమిషాలు, 2024 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా 56 నిమిషాలు, 2024 పూర్తిస్థాయి బడ్జెట్ సందర్భంగా 85 నిమిషాలు, ప్రస్తుత 2025 బడ్జెట్ సందర్భంగా 75 నిమిషాల పాటు ప్రసంగం చేశారు.

# కేంద్ర బడ్జెట్లో ఏపీని దారుణమైన రీతిలో విస్మరించారు: జైరాం రమేశ్

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎన్నికలు ఉన్నందునే బీహార్ కు భారీ బొనాంజా ప్రకటించారని, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దారుణమైన రీతిలో విస్మరించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ కు భారీ ఎత్తున వరాలు ప్రకటించడం ఆశ్చర్యమేమీ కలిగించలేదని, ఈ ఏడాది బీహార్ లో ఎన్నికలు జరగనుండడమే అందుకు కారణమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వానికి బీహార్, ఏపీ వెన్నుదన్నుగా ఉన్నాయని... కానీ బీహార్ కు భారీ కేటాయింపులు చేసి, ఏపీ పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారు... ఎందుకని? అని జైరాం రమేశ్ సూటిగా ప్రశ్నించారు. అంతేకాదు, వార్షిక బడ్జెట్ ను రూపొందించిన విధానంపైనా ఆయన విమర్శలు చేశారు. "ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ నాలుగు రంగాల్లో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొంటోంది. అవి 1. వాస్తవ వేతనాల స్తంభన 2. సామూహిక వినియోగంలో సరళత్వం లోపించడం 3. ప్రైవేట్ రంగంలో మందగించిన పెట్టుబడుల రేటు 4. సంక్లిష్టమైన సమస్యాత్మక జీఎస్టీ విధానం. ఈ రుగ్మతలను నయం చేయడానికి నేడు ప్రకటించిన బడ్జెట్ ఏమాత్రం సరైనది కాదు. కేవలం ఆదాయపన్ను చెల్లింపుదారులకే ఈ బడ్జెట్ తో ఊరట లభించింది. ఈ బడ్జెట్ తో ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూడాలి" అని జైరాం రమేశ్ వివరించారు.

# రక్షణ రంగానికి రూ. 6.81 లక్షల కోట్లు.. గతేడాది కంటే ఎంత పెరిగిందంటే?

మొదటి పేజి తరువాయి

పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,81,210 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గతేడాది(బడ్జెట్ 2024) రక్షణ రంగ కేటాయింపులు రూ.6,21,940 కోట్లుగా ఉంది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ సారి రక్షణ బడ్జెట్ 9 శాతం పెరగడం విశేషం. బడ్జెట్‌లో మొత్తం రక్షణ మూలధన వ్యయం రూ.1,92,387 కోట్లుగా నిర్ణయించారు. ఇందులో పింఛను కోసం రూ.1,60,795 కోట్లు కలిపి రెవెన్యూ వ్యయం రూ.4,88,822 కోట్లుగా ఉంచారు. మూలధన వ్యయం కింద ఎయిర్‌క్రాఫ్ట్, ఏరో ఇంజన్లకు రూ.48,614 కోట్లు, నావికాదళానికి రూ.24,390 కోట్లు కేటాయించారు. ఇతర పరికరాల కొనుగోలు కోసం రూ.63,099 కోట్లు కేటాయించారు.

గత బడ్జెట్‌లో రక్షణ రంగ కేటాయింపులు ఇలా..

కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగానికి 2023-24 బడ్జెట్‌లో రూ.5.93 లక్షల కోట్లు కేటాయించగా.. 2024-25లో రక్షణ బడ్జెట్ రూ.6.21 లక్షల కోట్లకు పెంచారు. ఫిబ్రవరిలో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లో మొత్తం కేటాయింపుల్లో ఎలాంటి మార్పు లేదు. మధ్యంతర బడ్జెట్‌లో కేవలం రూ.10,000 కోట్లు మాత్రమే మూలధన వ్యయం పెరిగింది.

స్వాతంత్ర్యానంతరం రక్షణ రంగంపై వ్యయం ఎంత పెరిగింది?

స్వాతంత్ర్యం తర్వాత దేశం మొదటి బడ్జెట్‌ను 26 నవంబర్ 1947న %=ఖ% షణ్ముగం చెట్టి సమర్పించారు. ఈ బడ్జెట్ మొత్తం పరిమాణం అంటే మొత్తం వ్యయం ?197.39 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి మాత్రమే కేటాయించారు. స్వతంత్ర భారత తొలి బడ్జెట్‌లో రూ.92.74 కోట్లు అంటే 46% రక్షణ సేవలకు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించారు. దీని తర్వాత మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2013-14 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.2,03,672 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. 2013-14తో పోలిస్తే గత బడ్జెట్ 2024-25లో మోదీ ప్రభుత్వ రక్షణ బడ్జెట్ కేటాయింపులు రెండింతలు పెరిగాయి.

చైనా బడ్జెట్ మన బడ్జెట్ కంటే ఎక్కువ

రక్షణ వ్యయంపై ఏప్రిల్ 2024లో విడుదల చేసిన స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (%ూఞ=×%) నివేదిక ప్రకారం 2023లో అత్యధికంగా సైనిక వ్యయం చేస్తున్న టాప్ 10 దేశాలలో భారతదేశం %వి%83.6 బిలియన్ల వ్యయంతో నాల్గవ స్థానంలో ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే.. చైనా 296 బిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్ రెండవ స్థానంలో ఉంది. భారత్ రక్షణ బడ్జెట్ చైనా రక్షణ బడ్జెట్‌లో మూడింట ఒకటో వంత మాత్రమే ఉంది..

# ఘనంగా అరకు ఉత్సవ్.. పాట పాడిన కలెక్టర్ అభిషేక్.. డ్యాన్స్‌తో అదరగొట్టిన మరో ఐఏఎస్ అధికారి!




అమరావతి : అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాంతమైన అరకులో చలి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అరకులోయలో 'చలి ఉత్సవ్-25' శుక్రవారం ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేశ్ కుమార్ ఉత్సవ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చలి ఉత్సవాలు జరుగుతున్నాయి. గిరిజన ప్రాంతాల ఆహార, వాణిజ్య పంటల ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో 7 రాష్ట్రాల కళాకారులు పాల్గొన్నారు. ఐఏఎస్ అధికారులు పాల్గొని గులాబీ తలపాగా చుట్టుకుని నృత్యం చేశారు. అలాగే ఐఏఎస్ అధికారి అభిషేక్ గొంతు సవరించడం హైలైట్‌గా నిలిచింది. 30 రోజుల్లో ప్రేమించడం ఏలా సినిమాలోని నీలి నీలి ఆకాశం పాట ఆలపించారాయన. మూడు రోజులపాటు నిర్వహించే అరకు ఉత్సవ్‌ను స్థానికులు, పర్యాటకులు ఆస్వాదించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. శని, ఆదివారాల్లో అధిక సంఖ్యలో పర్యాటకులు విచ్చేస్తారని అధికారులు భావిస్తున్నారు.

# కెసిఆర్ అసెంబ్లీకి రా.. నువ్వో.. నేనో తేల్చుకుందాం

మొదటి పేజి తరువాయి



అంతమాత్రాన సల్మాన్‌ఖాన్ స్టార్ కాకుండా పోతారా అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాల 150 వార్షికోత్సవం కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓడించి ఫాంహౌజ్‌కు పరిమితం చేసినా కెసిఆర్‌లో అహంకారం తగ్గలేదని ఆ యన మండిపడ్డారు. ఫాంహౌజ్‌లో ఉండి స్టోరీలు చెప్పొద్దని సిఎం ఆగ్ర హం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వస్తే ప్రభుత్వం ఏం చేస్తుందో చెబుతామని ఆయన అన్నారు.నువ్వో, నేనో తేల్చుకుందాం రా అని సిఎం సవాల్ చేశారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే గుమ్మికింద పందికొక్కుల్లా మిగులు బడ్జెట్‌ను మింగేశారని సిఎం ఆరోపించారు.

సోషల్ మీడియాలో వచ్చిన లైకులు చూసి కెసిఆర్‌కు సంతోషం%ౌ.

అబద్ధాల వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓడిపోయిందని, పార్లమెంట్ లో గుండు సున్నా వచ్చిందని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. అయినా మళ్లీ ఫాంహౌజ్‌లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని సిఎం అన్నారు. రైతులకు రైతుభరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్స్, యువతకు 50 వేల ఉద్యోగాలతో పాటు అనేక పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు. బిఆర్‌ఎస్ హయాంలో మాదిరిగా రాష్ట్రాన్ని తాము దోచుకోవడం లేదన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన లైకులు చూసి కెసిఆర్ సంతోష పడుతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. రాఖీసావంత్‌కు కూడా టిక్‌టాక్‌లో లైకులు బాగానే వస్తాయని, అదే మాదిరిగా బిఆర్‌ఎస్‌కు వచ్చాయని సిఎం కౌంటర్ ఇచ్చారు.

కెసిఆర్ కాలం చెల్లిన రూ.1,000ల నోటుతో సమానం

కెసిఆర్ కాలం చెల్లిన రూ.1,000ల నోటుతో సమానం అని, ఆ నోటు దగ్గరుంటే జైలుకే తప్ప ఉపయోగం లేదని సిఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం పోగానే ఫాంహౌజ్‌కు పరిమితం అయిన కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలతో సంబంధాలు తెగిపోయాయన్నారు. కెసిఆర్ సరిగ్గా నిలబడే పరిస్థితే లేదని, ఇక బలంగా కొట్టే దమ్ము ఉందా?" అని రేవంత్ రెడ్డి విమర్శించారు. దమ్ముంటే అసెంబ్లీకి కెసిఆర్ రావాలని ఆయన సవాల్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో టీచర్ నియామకాలు జరగలేదని, తమ ప్రభుత్వం రాగానే 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని ఆయన అన్నారు. గతంలో నోటిఫికేషన్లు ఇస్తే సంవత్సరాల తరబడి నియామక ప్రక్రియ జరిగేదన్నారు. తమ ప్రభుత్వం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్లక్ష్యం చేసిందన్నారు. బిఆర్‌ఎస్ హయాంలో వర్సిటీలు పునరావాస కేంద్రాలుగా మారాయని, తమ ప్రభుత్వం రాగానే విసిలను నియమించామని, ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచామని, 21వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించామని, ఎలాంటి వివాదం లేకుండా 35 వేల మంది ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.. అదే విధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఉందని, విద్యార్థులకు చేసేది ఖర్చు కాదని పెట్టుబడిని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్యాశాఖను నిర్వీర్యం కాకుండా అభివృద్ధి చేయడానికి సంకల్పించామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 నెలలోనే 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 21 వేల మంది టీచర్లకు పదోన్నతులు, 35 వేల మంది టీచర్లకు బదిలీలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

# వేతన జీవుల ఖాతాల్లో కోతలు, వాతల్లేవ్.. రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్: బండి సంజయ్

హైదరాబాద్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రూ.12 లక్షల ఆదాయం వరకు ఇక పన్ను లేదని పేర్కొన్నారు. వేతన జీవుల ఖాతాల్లో ఇక కోతలు, వాతలు ఉండవని, వారి బంగారు భవితకు ప్రణాళికలు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇది కేవలం పద్దు కాదని, ప్రతి భారతీయ కుటుంబంలో సంతోషాల పొద్దు అని పేర్కొన్నారు. మధ్య తరగతి కుటుంబాల్లో చిరునవ్వులు, వేతన జీవుల ముఖాల్లో సంతోషపు వెలుగులు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భారతీయులందరి తరఫునా కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ అని ఆయన మరో ట్వీట్ చేశారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందని పేర్కొన్నారు. సాహసోపేతమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేశ ప్రజలందరి తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు.

# గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం... రేవంత్ రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి



మొదటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గోషామహల్ శాసనసభ్యుడు, బీజేపీ నేత రాజాసింగ్ అన్నారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రి భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడాన్ని స్థానికులు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కరోనా వంటి వ్యాధులకు చికిత్స అందిస్తారని, ఈ క్రమంలో స్థానికులు వైరస్ వంటి వ్యాధుల పట్ల భయాందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. గోషామహల్ మైదానంలో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై శాసనసభలో తాను మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. పాత ఆసుపత్రి వద్దే నూతన నిర్మాణానికి తగిన స్థలం ఉందని ఆయన తెలిపారు.. నూతన భవన నిర్మాణాన్ని మైదానం చుట్టూ ఉన్న ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారి ఆవేదనను ముఖ్యమంత్రి ఆలకించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో ఉన్నందున ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని తెలిపారు. ముఖ్యమంత్రి ఒకసారి స్థానికులతో మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆందోళనలు చేయాల్సింది మా వాళ్లే: సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

అమరావతి : ఈ నెల 5వ తేదీన వైసీపీ ధర్నాకు పిలుపునివ్వడంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆందోళనలు చేయాల్సింది వాళ్లు (వైసీపీ) కాదని, వ్యవస్థలను సర్వనాశనం చేసిన వైసీపీ సర్కారు పాపాలపై ధర్నాలు చేయాల్సింది తామేనని అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిన వైసీపీ ధర్నాల పేరుతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థులకు బకాయిలు పెట్టి పోయి ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారని ప్రశ్నించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసిందని చెప్పారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థకు సంబంధించి అసర్ (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదిక వైసీపీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి అద్దం పడుతోందని అన్నారు. నారా లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నారన్నారు. ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా ఏ1, ఏ2లతో పాటు అంతా తామై వ్యవహరించిన ఆ నలుగురిలో ఎవరిపైనా చర్యలు లేవని మా వాళ్లు (టీడీపీ) ధర్నా చేయాలంటున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఇంకా తెర వెనుక నుంచి వాళ్లే పెత్తనం చేస్తున్నారని వస్తున్న వార్తలు చూసి మా కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురవుతున్నారన్నారు. వైసీపీ మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వారి పాపాలకు ఫలితం అనుభవించేలా శిక్షలు పడాలని మేమే రోడ్డెక్కాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు పెరట్లో పింక్ డైమండ్ ఉందని చెప్పిన రోజే విజయసాయిరెడ్డి కాలర్ పట్టుకుని ఎత్తి బొక్కలో వేసుండాల్సిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామికి పింక్ డైమండ్ అనేదే లేదని జగన్ రెడ్డి సొంత మనిషి ధర్మారెడ్డి ప్రకటించారని అన్నారు. వైసీపీ పాలనలో చంద్రబాబు నుంచి కార్యకర్త వరకు నరకం అనుభవించారన్నారు. ల్యాండ్ రికార్డులు ఇష్టారాజ్యంగా మార్చేయడంతో ప్రతి ఒక్కరూ బాధితులుగా మిగిలారని పేర్కొన్నారు. పుంగనూరులో పెద్దిరెడ్డి నుంచి విశాఖలో విజయసాయిరెడ్డి వరకు ఎక్కడ చూసినా భూదందాలే జరిగాయని ఆరోపించారు. అధికారంలో ఎవరైనా ఉండొచ్చు.. ప్రజల సొత్తును కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. కానీ వాళ్లే అక్రమాలు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. మైనింగ్, రెవెన్యూ తదితర కీలకశాఖల్లో బ్యాక్ డోర్ ఎంట్రీ ఇచ్చి దోపిడీకి పాల్పడిన వారు రక్షించబడుతుండటాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏ1, ఏ2 నుంచి ఆ నలుగురితో పాటు వైసీపీ ఐదేళ్ల పాలనలో దోపిడీలు, దుర్మార్గాలు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకూడదని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని సోమిరెడ్డి అన్నారు.

# అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక కులానికో సంబంధించిన వ్యక్తి కాదు : కేటీఆర్



వికారాబాద్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక కులానికో సంబంధించిన వ్యక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పరిగి నియోజక వర్గంలోని దాస్యానాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బోధించు.. సమీకరించు.. పోరాడు.. అని చెప్పిన అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టింది కేసీఆర్ మాత్రమే. ఏ విధంగా అంటే 2001లో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, తెలంగాణ వస్తే వచ్చే లాభం ఏంటో బోధిస్తూ, ఆనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతూ.. 14 ఏండ్లు పోరాడి పోరాడి చివరకు అహింసాయుతమైన పద్ధతుల్లో చావు నోట్లో తలపెట్టి మీ అందరి దయతో అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ సాధించుకున్నాం. ఆ మహనీయుడికి చప్పట్లతో ధన్యవాదాలు, నివాళులు చెప్పాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకపోతే ఇవాళ తెలంగాణ లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు గుర్తించాయి. హార్వర్డ్, ఆక్స్ ఫర్డ్ లాంటి యూనివర్సిటీలు పిలిచి.. 75 ఏండ్ల కిందట వారితో ఉపన్యాసాలు ఇప్పించుకున్నాయి. మన దేశంలో మాత్రం దళితులకు మాత్రమే ఆయనను ఆరాధ్య దైవంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అంబేద్కర్ ఒకళ్లకు పరిమితం కాదు. గాంధీ, నెహ్రూ కంటే ఎక్కువ మేధస్సు కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని గుర్తించి, దాస్యానాయక్ తండాలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసి, ఆవిష్కరించేందుకు నన్ను పిలవడం ఆనందంగా ఉంది. దాస్యానాయక్ తండా ప్రజలకు రుణపడి ఉంటాను. దళితులకు, గిరిజనులకు మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వలేదు. మన దేశంలో అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడం వల్ల 1952 ఎన్నికల్లోనే ఆడబిడ్డలందరికి ఓటు హక్కు కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19 వల్లే ఈ దేశంలో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని కేటీఆర్ తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు రియాక్షన్.. ఏమన్నారంటే?



అమరావతి : : 2025 కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నానంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. . బడ్జెట్ ప్రసంగంలో ఏపీ ప్రస్తావన చేయకపోవటం పై కాంగ్రెస్ తో సహా ఇతర పార్టీల నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ సమయంలో కేంద్రం గత ఏడు నెలల కాలంలో ఏపీకి అందించిన సాయం గురించి చర్చ జరుగుతోంది .ప్రజా అనుకూల, ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో మహిళా సంక్షేమం, పేదతరగతి ప్రజలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని వివరించారు. అలాగే వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి కోసం ఐదు కీలక రంగాలను గుర్తించారని చంద్రబాబు పేర్కొన్నారు.ఆరు కీలక రంగాల్లో రానున్న అయిదేళ్ల కాలంలో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకం చేస్తుందని పేర్కొన్నారు. దేశ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేసిందని.. దేశాభివృద్ధి కోసం ఇదో సమగ్ర, సమ్మిళిత బ్లూప్రింట్‌గా చంద్రబాబు అభివర్ణించారు. దేశానికి వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు కేంద్ర బడ్జెట్‌లో పన్నుల నుంచి ఉపశమనం కలిగించారని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు జరగకపోయినా.. ఏపీలోని పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి రూ. 54 కోట్లు, పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖపట్నం పోర్టుకు రూ.730 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఏపీలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతం కోసం రూ.162 కోట్లు, రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టుకు రూ.242.50 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు రూ.375 కోట్లు, జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇవి కాక జల్ జీవన్ మిషన్ పొడిగింపు, ఉడాన్ ద్వారా కూడా ఏపీకి మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## పాదయాత్ర ను ప్రారంభించిన ఎంఎల్ఏ పోచారం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి,పోచారం శంభు రెడ్డి.అనంతరం ప్రతీ సంవత్సరం లాగే పాదయాత్ర నిర్మల్ జిల్లా బాసర సరస్వతి దేవి ఆలయానికి బాన్సువాడ



పట్టణం నుండి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ( బాసర ) కి వెళ్ళుతున్న సరస్వతి స్వాముల మహా పాదయాత్రను పట్టణంలోని సరస్వతి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం పోచారం మాట్లాడుతూ నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ): బీర్కూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో లో మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు తమ్మలి శ్రీనివాస్ మాట్లాడుతూ పురాణాల ప్రకారం, బృగ మహర్షి వంశంలో మార్కండేయుడు జన్మించాడు. ఈయన శివుడు, విష్ణువుకు గొప్ప భక్తుడిగా ఉండేవాడు. ఈయన పేరిట 'మార్కండేయ పురాణం' అనే పురాణం ఉంది. మార్కండేయ మహర్షి గురించి భాగవతం, మహాభారతంలో కూడా అనేక పర్యాయాలు ప్రస్తావించబడింది. ఉత్తరఖాండ్‌లోని ఉత్తర కాశీ జిల్లాలోని యమునోత్రి ఆలయానికి వెళ్లే మార్గంలో 'మార్కండేయ తీర్థం' అని పిలువబడే భక్త మార్కండేయుడికి అంకితం చేయబడిన పవిత్ర స్థలం అది. మార్కండేయుడిని 16 సంవత్సరాల సమయంలోనే ఈశ్వరుడు మరణం నుంచి తప్పించాడని చాలా మంది నమ్ముతారు. అందుకే మార్కండేయుని జయంతి వేళ ప్రత్యేక పూజలు, ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మార్కండేయుని చరిత్ర, మార్కండేయ జయంతిమార్కండేయుని కథ..అష్టాదశ పురాణాలలో ఒకటి మార్కండేయ పురాణం. శివ భక్తుల గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ మార్కండేయుని పేరు కచ్చితంగా వినిపిస్తుంది. చిన్నారుల్లో దేవుడి పట్ల విశ్వాసాన్నీ, కోరికలను నెరవేర్చుకోవడంలో చూపాల్సిన పట్టుదలను పెంచేందుకు మార్కండేయుని కథను ఆదర్శంగా చెబుతారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు పెండ్యాల నర్సింలు, , షేర్ల విజయ్ కుమార్,నాగరాజు, షేర్ల అశోక్,నర్సింలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనిఖీ



బీర్కూరు, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయినట్టు నిన్న సోషల్ మీడియాలో వచ్చిన ఫేక్ ప్రచారాన్ని గమనించిన ఆవిడ హుటాహుటిన దామరంచ పాఠశాలను సందర్శించడం జరిగింది. నిన్న వచ్చిన సోషల్ మీడియా కథనం అవాస్తవం అని సబ్ కలెక్టర్ అన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను



మరియు వంటగదిని సందర్శించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేయడం జరిగింది.ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలీ లేనిచో కఠిన చర్యలు ఉంటాయని అన్నారు విద్యార్థుల పట్ల అలసత్వం చూపొద్దని చెప్పారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ దేశం లోనే అత్యున్నతమైన ఉద్యోగం కలెక్టర్ అని అన్నారు నా మొదటి పోస్టింగ్ బాన్సువాడ లో సబ్ సబ్ కలెక్టర్ గా నియమితులు ఐయనని అన్నారు మీరందరు బాగా చదివి అత్యున్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.

## మున్నూరు కాపు బరంగ్ ఏడిగి గ్రామ కమిటీ ఎన్నిక...



బీర్కూర్, మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్) : మున్నూరు కాపు రాష్ట కార్యదర్శి డోంగ్లీ శ్రీనివాస్ ఆదేశాలకు మేరకు కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం బరంగ్ ఏడిగి గ్రామ కమిటీని ఉమ్మడి మండలాల అధ్యక్షులు సాయి కృష్ణ పటేల్, మండల యువత కార్యదర్శి రెంజర్ల అనిల్ పటేల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని(పెద్దలు) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడి గా నల్లి లక్ష్మణ్ పటేల్, ఉపాధ్యక్షులుగా రెంజర్ల అంజాయ్య, కోటల్ రాము,ప్రధాన కార్యదర్శిగా నల్లి గోపి , కోశాధికారిగా గుర్ల సుభాష్ , కార్యదర్శిగా గుర్ల శ్రీను , కార్యవర్గ సభ్యులుగా రెంజర్ల అంజయ్య ,బస సాయిలు ,బస్వాపురం గజేందర్ , కోటల్ గంగాధర్, గుర్ల హన్మాండ్లు,గుర్ల సురేష్,గుర్ల ప్రకాష్, రెంజర్ల సాయిలు,కొట్టె గంగారాం లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత మరియు పెద్దలు పాల్గొని కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో మున్నూరు కాపు గ్రామ యువత అధ్యక్షుడు రెంజర్ల సురేష్,ప్రధాన కార్యదర్శి నల్లి శివ,కోశాధికారి అమ్ముల పోశెట్టి ,కార్యదర్శి గుర్ల రవి,నల్లి అశోక్ ,సాయి బాబా,శ్రీకాంత్,సుధాకర్,పాల్గొన్నారు.

## బీరంగూడ గ్రామానికి చెందిన కౌన్సిలర్లకు ఘన సన్మానం



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)పటాన్చెరు నియోజకవర్గం లోని అమీన్పూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్స్ పదవి విరమణ సందర్భంగా బిరంగూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో బీరంగూడకి చెందిన నలుగురు కౌన్సిలర్స్ ఎడ్ల రమేష్ ఎడ్ల సంధ్య నరసింహ గౌడ్ గోక అనురుద్ రెడ్డి గారికి ఘనంగా సన్మాన కార్యక్రమం




గ్రామస్తులు నిర్వహించడం జరిగింది. ఎడ్ల రమేష్ బీరంగూడ గ్రామ అభివృద్ధి పథంలో తనవంతు సేవలందించి సందర్భాన్ని బట్టి సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి కృషి చేసినందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎడ్ల రమేష్ మాట్లాడుతూ నా వంతు సహాయ సహకారాలు గ్రామానికి ఎల్లప్పుడూ ఉంటాయని గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు పృథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి మరియు గ్రామస్తులు సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. గత మూడు తరాలుగా మా కుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్‌చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పృథ్వీరాజ్ అన్నారు.

## శ్రీ ఆదినారాయణ స్వామిని దర్శించుకున్న... శ్రీకాంత్ మున్షీ అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ్ అధ్యక్షులు శ్రీకాంత్ మున్షీ



జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయ ఆలయాన్ని తొలిసారిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిగా అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ్ అధ్యక్షుడు శ్రీకాంత్ మున్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తెలంగాణలో కెల్లా వేయ్యేలా చరిత్ర కలిగిన ప్రసిద్ధి చెందిన ఆలయం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామివారి ఆలయం ఇక్కడ బంగారు బల్లి వెండిబల్లి ఎంతో విశేషమని పేర్కొన్నారు. నేటి నుండి బ్రహ్మోత్సవాలు మొదలుకొని 10వ తేదీ వరకు ఉంటాయని 8వ తేదిన ముఖ్య ఘట్టమని జాతర రథయాత్ర ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ్ అధ్యక్షుడు శ్రీకాంత్ మున్షీ, వేణుగోపాలరావు, ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు, ధర్మకర్తలు కొండల్ రావు, వెంకట మల్లికార్జున్, శ్రీనివాస్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు



శుభోదయం న్యూస్, తాడ్వాయి మండలం: కొండపర్తి గ్రామంలో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన ఈసం నాగయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన ఈసం సుదర్శన్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు ఈసం నాగయ్య గారి ఆత్మ శాంతించాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గిం మణయ్య మరియు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ జాజ చంద్రం మరియు మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రేగ నరసయ్య గారు తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ ముదిరాజ్ కామారం గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్నుబెల్లి శేషగిరిరావు మరియు తాడ్వాయియూత్ సభ్యుడు చీమల శ్రవణ్ సోషల్ మీడియా ఇంచార్జ్ పాయం ప్రేమ్ సోలం రాము తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి కామారం గ్రామాల స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీల ఎంపిక



(శుభోదయం న్యూస్) : బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి అక్క ఆదేశాల మేరకు తాడ్వాయి కామారం గ్రామాల స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీలను ఎంపిక చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గమ్ రమణయ్య మాజి జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రేగ నరసయ్య మాజీ ఎంపీపీ జాజ చంద్రం లు హాజరయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ కమిటీ ఉద్దేశించి రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మీ గ్రామ కమిటీ మీద ఉంటుందని ఈ సందర్భంలో చెప్పడం జరిగింది. తాడువాయి పంచాయతీ పరిధిలోని స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ. తుమ్మల రాజేందర్, చీమల శ్రావణ్, కుక్కల చెందు, గట్టు వంశీ, మంతెన నాగరాజు, ఎస్ బాబు, చింతల రఘుపతి, చింతల సురేష్, గోగు బద్రయ, దుర్గం వెంకటేష్, గ్రామ కమిటీ సభ్యులుగా కొర్నిబెల్లి అశోక్ పాయం ప్రేమ్ రేగలక్ష్మి కొర్నిబెల్లి అనసూయ చంద భాగ్య చంద శ్రావణ్ కొర్నిబెల్లి ఆదినారాయణ రేగ లక్ష్మీనరయ్యా కోరం ప్రశాంత్ పాయం సాయి తేజ ఎన్నుకోవడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన బీఆర్ఎస్ నాయకులు



మంగపేట మండలం: (శుభోదయం న్యూస్) : నర్సింహసాగర్ గ్రామానికి చెందిన ఇనగంటి రమేష్ -బిందుశ్రీ ల రెసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థానం చైర్మన్ నూతిలకంటి ముకుందం, నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్, మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేక్కం జగదీష్, ,యూత్ నాయకులు, గౌని రమేష్, ముప్పారాపు సందీప్, పార్టీ నాయకులు సోమన్న, కొమరయ్య,తదితరులు పాలుగోన్నారు.

## ప్రాణాన్ని బలిగొన్న విద్యుత్ వైరు



సంగెం: (శుభోదయం న్యూస్) : మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో పతంగి.రాజు గౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవనాధారం గడుపుతున్న రాజు గౌడు కు మొదటి భార్య అకాల మరణం చెందినది.మొదటి భార్యకు సంతానం ఇద్దరు అమ్మాయిలు రెండవ భార్య మమతకు ఇద్దరూ అబ్బాయిలు రాజు కులవృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాజు గౌడ్ కల్లు గీసే తాటి చెట్టు పక్కన 11 కె.వి విద్యుత్తు లైను ఉంది దానిని చూసుకుంటూ రోజు యధావిధిగా తాడిచెట్టు ఎక్కి జీవనోపాధి సాగిస్తున్నాడు శుక్రవారం సాయంత్రం యధావిధిగా కులవృత్తి లో భాగంగా తాడు దగ్గరికి వెళ్ళాడు. తాడిచెట్టు పైకెళ్ళి మెర వేసి మట్ట అడ్డమున్నదని కట్ చేశాడు అదే క్రమంలో పక్కనే ఉన్న 11 కెవి లైను వైరు మీద పడి మంటలేసి విద్యుత్ షాక్కు గురై చెట్టుపైనే ప్రాణాలు వదిలాడు. ఎంతసేపటికి రాజు ఇంటికి రాకపోవడంతో భార్య ఇంకా రాలేదని వెతుకుతూ తాటి చెట్టు దగ్గరికి పోయేవరకు రాజు గౌడ్ విద్యుత్ షాక్ తో మరణించి తాడుపైనే ఉన్నాడు. మృతదేహాన్ని ప్రజలందరి సాయంతో జెసిబి తో కిందపడేసి పోలీసులు శవ పంచనామా చేశారు. రాజు కుటుంబానికి న్యాయం చేయాలని విద్యుత్ శాఖను కోరారు.

## తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్



సంగెం (శుభోదయం న్యూస్) : కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న 3వ.తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ యందు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కబడ్డీ జట్టు మూడో స్థానంలో నిలిచింది. విజేతలకు స్పోర్ట్స్ ఐజిపి రమేష్ రెడ్డి మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి ,వరంగల్ పోలీస్ కమీషనరేట్ కబడ్డీ జట్టు మేనేజర్ నాగయ్య, కోచ్ అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ జట్టు కెప్టెన్ నాగేల్లి రవీందర్ మాట్లాడుతూ మాకు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి వరంగల్ కమీషనరేట్ సి పి అంబర్ కిషోర్ ఝా కి, ఎ డి డి ఐ, డి సి పి సురేష్ కి, ఎ సి పి నాగయ్య కి, ఎ సి పి అనంతయ్య కి, ఆర్ ఐ చంద్రశేఖర్ కి, ఆర్ ఐ స్పర్జన్ రాజ్ కి,మిగతా ఆఫీసర్స్ అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జట్టులోని ప్రతి సభ్యుడు కఠోరమైన సాధన చేయడం. ప్రతి ఒక్క సభ్యుడు సహకరించి కలిసికట్టుగా ఆడటం వల్ల ఈ యొక్క విజయం సాధ్యమైందని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి పెడతామని తెలిపారు.



# విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ ప్రారంభం



పాపన్నపేట, శుభోదయం న్యూస్ : మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ లో భాగంగా శనివారం స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.పదవ తరగతి చదివే విద్యార్థులకు గత కొంతకాలంగా ఉదయం సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.కాగా ఫిబ్రవరి 1 నుండి మార్చి 20 వరకు విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈసందర్భంగా మొదటి రోజు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో బెల్లం పట్టీలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ ప్రవీణ్,ఉపాధ్యాయులు యాదయ్య,వేణుగోపాల్ రెడ్డి,నాగరాజు,సిఆర్పి సత్యనారాయణ రెడ్డి,మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో వాటర్ ప్లాంట్ ను బాగు చేయించండి

### వసతి గృహ సంక్షేమ అధికారి పి జయప్రద




ప్రతినిధి, శంకర్‌పల్లి (శుభోదయం న్యూస్) : : శంకర్‌పల్లి మండల కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ బాలికల వసతి గృహంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినిలు ఉంటారు. ప్రస్తుతం 113 మంది విద్యార్థినులకు గాను 98 మంది విద్యార్థినులు వసతి గృహంలో ఉంటారు. వసతి గృహంలో ఉన్న వాటర్ ప్లాంట్ కొన్ని నెలల నుండి పని చేయడం లేదు. వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించండని వసతి గృహ సంక్షేమ అధికారి పి జయప్రద అధికారులను, ప్రజా ప్రతినిధులను, దాతలను కోరారు. మిషన్ భగీరథ నీటిని విద్యార్థులకు అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఒక్కోసారి బబుల్స్ ద్వారా మంచి నీటిని తెప్పించి విద్యార్థులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.



## కుంభమేళాలో నాగ సాధువులకు చెందిప్ప మరకత శివాలయ చరిత్రను వివరించిన.... ఆల్ ఇండియా ప్రచారం కమిటీ చైర్మన్

శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో 144 సంవత్సరాల మహా కుంభమేళా జరుగుతుంది. ఈ సందర్భంగా శంకర్పల్లి మండలం చెందిప్ప గ్రామ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి కుంభమేళాకు వెళ్లారు. శనివారం అక్కడ ఉన్న నాగ సాధువులను మర్యాదపూర్వకంగా కలిసి మరకత శివాలయ చరిత్రను వివరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

## అమీన్పూర్ రూరల్ మండల్ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో....

### జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి కిష్టారెడ్డిపేటలో ప్రచారం




అమీన్పూర్, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ అమీన్పూర్ రూరల్ మండల్ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి కిష్టారెడ్డిపేట్ లోని వివిధ కాలనీలలో అపార్ట్మెంట్లలో ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి గారిని ఆశీర్వదించి శాసనమండలికీ పంపాలని కలనిల నాయకులను కొరుతు వివిధ కాలనీ అధ్యక్షులు మరియు డిగ్రీ హోల్డర్స్ ను ఎన్రోల్మెంట్ గురిచి వివరించడం జరిగింది.

## ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎన్.వెంకటస్వామి



తిరుపతి, (శుభోదయం న్యూస్) : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకట స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయనమాట్లాడుతూ యాప్ ద్వారా ఆన్ లైన్ లో ఫోన్ ద్వారా, పౌర సేవా కేంద్రంలో ధరఖాస్తు ద్వారా, ఏ రూపంలో ఫిర్యాదు వచ్చినా జాప్యం చేయకుండా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. మల్కాపూర్ లోని పశువధశాల ను ఉపయోగం లోకి తీసుకురావాలనిఅన్నారు.ఇంటింటి నుంచి చెత్త సేకరణ పటిష్టంగా జరగడంతో పాటు సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కంపోస్ట్ యార్డ్, డి ఆర్ సి సి సెంటర్ లకు తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు నాగ భూషణం, సునీల్ రాథోడ్ , సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన షేక్ హాజీ అలీ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) స్థానిక గోదావరిఖనిపట్టణంలోని శనివారం రోజున లేబర్ కోర్టు పక్కన శనివారం గాంధీనగర్ నూరాణి అరబిక్ స్కూల్లో డాక్టర్ భవ్య కంటి హాస్పటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ, ఈ సందర్భంగా షేక్ హాజీ అలీ మాట్లాడుతూ. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లో నిరుపేద ప్రజలకు కంటి చూపు సరిగా లేక కళ్ళలో నుండి నీరు రావడం, వారికోసం ఈ ఉచిత వైద్య శిబిరం. నిర్వహించామని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చి రోగులకు వైద్య పరీక్షలు




నిర్వహించారు వైద్యురాలు డాక్టర్ భవ్య, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకున్నారు. రాబోయే రోజుల్లో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తరపున ప్రజలందరికీ మరిన్ని సేవలు చేయబోతున్నట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం డబ్ల్యూ ఓ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ బాజీ, జానీ ఆర్ట్స్, జాయింట్ సెక్రటరీలు ఎండి హసేన్, ఎండి ముబీన్. కోశాధికారి సయ్యద్ మోహిన్, లీగల్ అడ్వైజర్ ఎండి షానవాస్ చీఫ్ సెక్రటరీ ఎండి మునవర్, వైద్య సిబ్బంది సుమా, భాగ్య, షాహిద్, ఆటో యూనియన్ మాజీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ బురఖాన్, అఫ్జల్, టిప్పు, అన్వర్, ఆఫ్రిది, షఫీ, సయ్యద్ ఖాదర్ అలీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడికిలి బిగిద్దాం... మహా ప్రదర్శనకు భారీగా తరలి వెళ్దాం..

### మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగయ్య పిలుపు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) ఎస్సీ వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన " వేయి గొంతుకలు.. లక్ష డప్పులు' సాంస్కృతిక మహా ప్రదర్శనకు రామగుండం నియోజకవర్గం నుంచి మాదిగ, ఉప కులాలు భారీగా తరలి రావాలని మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖని నుంచి హైదరాబాదుకు 10 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి, అందుకు సంబంధించిన అద్దెను శనివారం గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ కు అందజేశారు. ఏడవ తేదీన ఉదయం గోదావరిఖని నుంచి ఉదయం ఈ ప్రత్యేక బస్సులు సిద్ధంగా ఉంటాయని, నియోజకవర్గ నలుమూలల నుంచి మాదిగలు ఒక సైన్యం లా తరలిరావాలని కోరారు. హైదరాబాదులో సాంస్కృతిక మహా ప్రదర్శన లో రామగుండం నియోజకవర్గ మాదిగ బిడ్డలు సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, పాముకుంట్ల భాస్కర్, కవ్వంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో తలపెట్టిన మహా ర్యాలీకి ఎం ఎల్ ఎఫ్ లాయర్ బార్ అసోసియేషన్ మద్దతు




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) మాదిగ లాయర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డప్పులు మాదిగల మండే గుండెచప్పుడు మహా ర్యాలీకి హైదరాబాద్ మద్దతుగా స్థానిక గోదావరిఖని కోర్టు నుండి డప్పులతో ర్యాలీగా బయలుదేరి ప్రెస్ క్లబ్ వరకు ర్యాలీ ముగించుకొని అనంతరం ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు జూపాక వెంకటి, మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు అందాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నాడు ఇట్టి ఉద్యమానికి భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి విప్లవ పార్టీలు కవులు



కళాకారులు మేధావులు కార్మిక సంఘాలు సబ్బండ కులాలు మద్దతు తెలిపాయి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఏడుగురితో కూడిన సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చింది కావున రాష్ట్రంలకు అధికారం ఉన్నది అని తీర్పు ఆగస్టు 1న 2024 వచ్చింది దీని ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లాయర్ ఆసంపల్లి రవి, ఇరుగురాళ్ల సంతోష్, బల్మూరి అమరేందర్రావు, పులిపాక రాజ్ కుమార్, సంజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ కన్వీనర్ కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, కాసిపాక రాజయ్య, మడిపల్లి దశరథం, జీవన్, వడ్లూరి శ్రీనివాస్, కోటిపల్లి దుర్గాప్రసాద్, దాసరి ఎల్లయ్య, పల్లె రాజయ్య, శైలజ, మేడం అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## : తెలంగాణ హైకోర్టు ఉస్మానియా మాజీ లా ప్రిన్సిపాల్ ని కలిసిన స.హ చట్టం కార్యకర్త

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- హైదరాబాద్ లో ఎంఎ, ఎల్ ఎల్ఎం. పిఎచ్ డి. మేనేజింగ్ డైరెక్టర్ అండ్ నేషనల్ చైర్మన్ డి -జాక్ అడ్వకేట్ తెలంగాణ హైకోర్టు, ఉస్మానియా మాజీ లా ప్రిన్సిపల్ డిపార్ట్మెంట్ అత్యున్నత పదవి డీన్ హెడ్ అతి చిన్న వయసులో చేపట్టి విద్యాసంస్థలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. గాలి వినోద్ కుమార్ ని కార్యాలయంలో శనివారం సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ఎస్క్యూటివ్ మెంబెర్ మరియు జిల్లా బిసి విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దండుగుల లింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం నిరంతర తపిస్తూ ఉండాలని తెలిపారు. ఆయన వెంట ప్రసాదు ఉన్నారు.

## సుధీ మరియు శృతి 2025కి సంబంధించిన అధికారిక పోస్టర్‌లను విడుదల చేసిన సిబిఐటి



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్, సుధీ మరియు శృతి 2025 అధికారిక పోస్టర్‌ను ఈ రోజు ఆవిష్కరించిది, సుది జాతీయ-స్థాయి టెక్నికల్ ఫెస్టివల్, విజ్ఞాన కౌశలం థీమ్‌తో మార్చి 4 మరియు 5 తేదీలో మరియు శృతి 2025 హల్సియోన్ థీమ్‌తో మార్చ్ 6 నుంచి 8 వరకు తేదీల్లో జరగనుంది. ఈ గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌కు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, సూది చైర్‌పర్సన్ ప్రొఫెసర్. వై. రమాదేవి, శ్రుతి 2025 వైస్ చైర్మన్ ప్రొఫెసర్ బి లింగారెడ్డి హాజరయ్యారు. , అధ్యాపకులు, విద్యార్థిలు మరియు ఇతర సిబ్బంది హాజరైరు.పోస్టర్ లాంచ్‌లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి.నరసింహులు మాట్లాడుతూ, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ లెర్నింగ్ అనుభవాలలో నిమగ్నమయ్యేలా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు విద్యార్థులను ప్రోత్సహించడానికి



కళాశాలో జరుగుతున్నా వివిధ కార్యక్రమాలు గురుంచి వివరించారు. సుధీ 2025 చైర్‌పర్సన్ ప్రొఫెసర్ వై రమా దేవి తన ప్రసంగంలో, యువ సాంకేతిక నిపుణులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అన్వేషించడానికి, పరిశోధనలో పాల్గొనడానికి మరియు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఒక వేదికగా సుధీ 2025 యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఆమె విద్యార్థులను సాంకేతిక పోటీలు, వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు మరియు పేపర్ ప్రెజెంటేషన్‌లలో పాల్గొనమని చెప్పారు. శ్రుతి 2025 విద్యార్థులకు స్వీయ-వ్యక్తీకరణ మరియు కళాత్మక ప్రకాశం కోసం వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇది హైదరాబాద్‌లో అత్యంత ఎదురుచూస్తున్న సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా మారింది. ఈ ఈవెంట్ సెలబ్రిటీ ప్రదర్శనలు మరియు ఇంటర్-కాలేజ్ పోటీలను కూడా నిర్వహిస్తుంది, దాని ఉత్సాహాన్ని మరియు గొప్పతనాన్ని పెంచుతుందిని వైస్ చైర్మన్ శృతి 2025 ప్రొఫెసర్ బి లింగా రెడ్డి తెలిపారు. సి బి ఐ టి విద్యార్థులు, కళాకారులు మరియు సాంస్కృతిక ఔత్సాహికులను రెండు ఈవెంట్‌లలో భాగంగా ఆహ్వానిస్తుందిని కళాశాల పి ఆర్ ఓ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ తెలిపారు.




## తెలంగాణకు తీవ్ర అన్యాయం: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

శుభోదయం ప్రతినిధి శంకర్‌పల్లి: ఫిబ్రవరి 01: కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ ఆరోపిం చారు. ఈ సందర్భంగా ఆమె గాంధీభవన్లో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసింది. దేశంలోని చిన్న రాష్ట్రమైన తెలంగాణకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నుంచి తగినంత కేటాయింపులు రాలేదనే బాధను వ్యక్తపరచడానికి నాకు మాటలు రావడం లేదు. తెలంగాణకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు.

## మోత్కూర్ మున్సిపల్ కమిషనర్గా సతీష్ కుమార్




మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ):మోత్కూర్ మున్సిపల్ కమీషనర్గా సతీష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సూర్యాపేట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్పెక్టర్గా విధులు నిర్వహించి ప్రమోషన్లో భాగంగా మోత్కూర్ మున్సిపల్ కమీషనర్గా బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. విధి నిర్వహణలో మున్సిపల్ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్నికలలో టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి..

### వైయస్సార్సీపి డోన్ నియోజకవర్గం బీసీ సెల్ విభాగం అధ్యక్షులు చనుగొండ్ల మద్దిలేటి నాయుడు....



డోన్, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని వైఎస్ఆర్సిపి డోన్ నియోజకవర్గం బీసీ సెల్ విభాగం అధ్యక్షులు చనుగుండ్ల మద్దిలేటి నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో విద్యాభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. గతంలో అమ్మఒడి కింద విద్యార్థి తల్లిదండ్రులకు రూ 15 వేలు నగదు జమ అయ్యేద్దన్నారు.అయితే ఎన్నికల సమయంలో అమ్మఒడి కింద ఇంట్లో ఎంతమంది ఉన్నా అంతమందికి రూ 15 వేలు ఒక్కొక్కరికి ఇస్తామన్న టిడిపి పార్టీ నేడు వాటిని అమలు చేయడం లేదన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయడం లేదన్నారు. త్వరలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ప్రేమాలయాలు .. క్రీస్తు ప్రార్ధనా మందిరాలు
## - ఫిబ్రవరి 2 కానుక మాత తిరునాళ్ల సందర్భంగా..



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మానవాళి ప్రేమ, శాంతి మార్గంలో పయనించాలని క్రీస్తు బోధిస్తే.. వాటిని ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ అనేక క్రైస్తవ మందిరాలు సేవలు అందిస్తున్నాయి. శాంతి, ప్రేమ, సహనం, దాన గుణాల సమ్మిళితమైన క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ, బోధనలను ఆచరిస్తూ.. మనిషిని సన్మార్గం వైపు నడిపించేలా అనేక క్రైస్తవ మందిరాలు శతాబ్దాలుగా జనులకు ప్రేమను పంచుతూ ప్రేమాలయాలుగా భాసిల్లుతున్నవి. వాటిలో రెంటచింతలలోని కథోలిక కానుక మాత దేవాలయం కాగా మరొకటి లూథరన్ చర్చి. దైవ ప్రేరణతో గర్భం దాల్చిన మరియ మాత బాల యేసుకు జన్మనిచ్చి, మోషే ధర్మశాస్త్ర చట్టాన్ని అనుసరించి తన తొలిచూలు వరపుత్రుడు బాల యేసుని ఆలయంలో సీయోను ప్రవక్త ద్వారా దేవునికి కానుకగా అర్పించి కానుక మాతగా భక్తుల నీరాజనాలు అందుకుంటోంది. ఆ విధంగా ఇక్కడ కానుక మాత దేవాలయం





1850లో నిర్మితమైంది. ఫాదర్ కెన్నడి, ఫెర్టినావ లూయిల్ దేవాలయ పై కప్పు నిర్మించగా, ఆ తర్వాత ఫాదర్ గ్రోవర్ 3 గోపురాలతో దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. విశ్వాసులు అధికం కావడంతో ఫాదర్ మేకల సైమన్ నూతన కానుక మాత దేవాలయానికి అంకురార్పణ చేయగా 1981 లో అప్పటి గుంటూరు మేత్రాసన పీఠాధిపతి కాగిత మరియదాస్ ప్రతిష్ఠించారు. ఈ కట్టడం పూర్తిగా కొండదరాయితో నిర్మితం కావడం విశేషం. ప్రార్ధన మందిరంలో ప్రతిమలు శిల్పకళాచాతుర్యానికి అద్దం పడతాయి. ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈ దేవాలయం అద్భుత కట్టడంతో వాహనదారులను, చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అలాగే పురాతన లూథరన్ చర్చి 1903 లో ఆల్బర్ట్ దొర గారిచే నిర్మితమైంది. బ్రిటిష్ వారు నిర్మించిన ఈ ఆలయ కట్టడం వారి సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. పూర్తిగా పైకప్పు పెంకులతో నిర్మించారు. అలాగే ఈ దేవాలయంలోని పెద్ద గంట ఆసియా ఖండంలోనే రెండోదిగా పేరొందింది. ఇక్కడి సంఘ కాపరులు ప్రతినిత్యం ప్రార్ధనలు చేస్తూ మనిషిని సన్మార్గం వైపు నడిచేలా దైవ సేవలో నిమగ్నమవుతూ సేవలందిస్తున్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 2న కానుక మాత తిరునాళ్ల మహోత్సవం జరుగుతోంది. ఈసారి 175 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుండడంతో సుదూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు గ్రామానికి చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు బిషప్పులు, విచారణ గురువుల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక దివ్య పూజా బలి కార్యక్రమాల్లో పలువురు విశ్వాసులు పాల్గొంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని చవిగోరనున్నారు. ఇప్పటికే గ్రామంలో తిరునాళ్ల సందడి నెలకొంది.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు
## భారీ సాంస్కృతిక కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



వెంకటగిరి, నియోజకవర్గంఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): ఏపి ప్రజాసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దల మునెయ్య తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో, విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఏపి ప్రజాసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ, భారతదేశంలో గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో, సామాజిక న్యాయమైన, ఎస్సీ కులాల ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వారి నాయకత్వంలో సుదీర్ఘకాల ఉద్యమం కొనసాగింది. దాని ఫలితమే గత సంవత్సరం ఆగస్టులో సుప్రీంకోర్టు ఎస్సీ కులాల, ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తీర్పుని అమలు క్రమంలో ఉమ్మడి తెలుగు రెండు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఎస్సీ కులాల, సామాజిక, ఆర్థిక, రాజకీయ, రంగాలలో స్థితిగతుల నివేదికను సమర్పించమని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ఆ క్రమంలోనే త్వరలో ఎస్సీ కులాల వర్గీకరణ అమలుపరచడానికి దేశంలోనే అన్ని ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదులు,మేధావులుకవులు, కళాకారులు మద్దతుతో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరగబోయే " లక్ష డప్పులు"వెయ్యిగొంతుల"మాదిగల భారీ సాంస్కృతిక ర్యాలీ కి ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోనే అన్ని జిల్లాల్లో ఉన్న ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి .ఎస్ కే రఫీ .డక్కిలి మండల ప్రధాన కార్యదర్శి .బండి రవి తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్
## జస్టిస్ కమిషన్ నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్ గా రవ్వా శ్రీనివాసులు




కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్( డిల్లీ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్ గా రవ్వా శ్రీనివాసులు గారిని నియమించారు.. ఈ సందర్భంగా శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా రత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు గారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా నేను చేస్తున్నటువంటి సోషల్ సర్వీస్ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను, పేద వారికి చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి ఇచ్చారని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## బీసీ రాయితీ రుణాలు కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి
## మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు



యాడికి ఫిబ్రవరి 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ): బీసీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ యాడికి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కొరకై మండల పరిధిలోని బీసీ వర్గాల వారు అర్హులైన 20 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల లోపు వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాల వారు ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు అని తెలిపారు. అర్హత కలిగిన బీసీ కులాల వారందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఎమ్మెల్యే కాకర్లకు ఘన స్వాగతం పలికి, ఘన సన్మానం చేసిన వరికుంటపాడు మండల టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర శుభోదయం న్యూస్ వరికుంటపాడు (గండిపాలెం): ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను వరికుంటపాడు మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. గండిపాలెంలో పోలిబోయిన చెంచు రామయ్య జలాశయం నీటి విడుదలకు వచ్చిన సందర్భంగా మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు,



మండల టిడిపి యూనిట్ ఇంచార్జ్ నాదెండ్ల రాజా, తెల్ల గొర్ల వెంకటయ్య లు కలిసి భారీ గజమాలతో కాకర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో గత ఐదు సంవత్సరాలలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డామని ఎమ్మెల్యే వచ్చిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్లు వేసి ప్రభుత్వ ఘనతను చాటి చెప్పారు అని అన్నారు. ఇంకా ఉన్న ఏవైనా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి రైతులకు సాగునీరు అందించడంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నాయకులకు కాకర్ల భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు పోక మహేష్, పొద మాధవ, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, గంగవరపు పుల్లయ్య, ఆవుల అరుణ, జనసేన మండల అధ్యక్షులు రసూల్, బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష అభివృద్ధి పనులు పరిశీలన అన్నదాన సత్రంలో అందుతున్న భోజన సదుపాయాలపై భక్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు..వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు.ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం



కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని, అన్నదాన ప్రసాద కేంద్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు.. అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వడ్డెళ్ళ రవిచంద్ర, కామినేని అశోక్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతు క్షేమమే దేశ క్షేమం
## పి ఎస్ ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కాలువలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

రైతుబిడ్డగా పి ఎస్ ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తా..!

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర శుభోదయం న్యూస్ (వరికుంటపాడు/ గండిపాలెం): మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి వరప్రసాద్ ని అయిన పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువలను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, కాలువల అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి కుడి ఎడమ కాలువ గేట్లను ఎత్తి కాలువకు నీళ్లను వదిలారు.15 లక్షల రూపాయలతో



కాలువ పూడిక తీత పనులను పూర్తి చేసి నీటిని వదిలి రైతాంగానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పి ఎస్ ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ప్రాజెక్టు కట్టపై దివంగత మాజీ ఎమ్మెల్యే పొలు బోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు పరిశ్రమలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. కాలువ పనులు పూర్తి చేసి నీటిని వదలడం ద్వారా 21



గ్రామాలకు సంబంధించిన సుమారు నాలుగువేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 21 అడుగులు ఉండగా దాని సామర్థ్యం 35 అడుగులు అన్నారు. అందుచేత పూర్తిగా ఆయుకట్టుకు నీటిని వదలలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన మెట్ట ప్రాంత వరప్రసాది ని గండిపాలెం రిజర్వాయర్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పురోహితులు జల హారతినిచ్చి కాలువకు నీటిని వదిలారు. అనంతరం గండిపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా అదే గ్రామంలోని మినీ గోకులాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండలం, వరికుంటపాడు మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అద్భుత దివ్య బాల యేసు మహోత్సవములు.
## ముఖ్యఅతిథిగా విజయవాడ పీఠాధిపతి
## తెలగ తోటి జోసెఫ్ రాజారావు



నూజివీడు ప్రతినిధి ఫిబ్రవరి 1. (శుభోదయం న్యూస్):అద్భుత బలయేసు తిరునళ్ళు 2 వరోజు ఘన0గా ప్రారంభం అయ్యాయి ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ మెత్రసనం పీఠాధిపతి శ్రీ తెలగతోటి జోషెప్ రాజారావు గారు సమిష్టి దివ్య పూజ అర్పించారు అద్భుత దివ్య బలయేసు నామంలో తెలుగు రాష్టాల్లో ఒక తెలంగాణ ఏంజెలా బలియేసు అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హనుమాన్ జంక్షన్ లో జ్యోతినగర్ లో కొలువు అయిన బలయేసు ప్రభువు ఎంతో మంది భక్తులు తన మనవులు ఎవరెతే కోరుకుంటారో వాళ్ళ కోరికలు తీర్చే దెవది దేవుడు పశుల పకలో జన్మించిన లోక మాన్యుడు అని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో విచారణ కర్తలు ఫాదర్ చేబ్రోలు జోషెప్ తంబీ ఫాథర్ వినోద్ జె ఎం జె సిస్టర్స్ పారిస్ కౌన్సిల్ సభ్యులు విన్ సండే ది సభ్యులు మరియదళ సభ్యులు బలయేసు యూత్ ఉపాధ్యాయ ఉపదేసులు విశ్వాసులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అగ్నిగుండ ప్రవేశం చేసిన ఆర్యవైశ్యులు





ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు సుమారు 40 మంది ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అగ్నిగుండ ప్రవేశం చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

## వేల్పుల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): హనుమంతునిపాడు మండలం హాజీపురం పంచాయతీకి చెందిన వేల్పుల రామయ్య, వెంకటరత్నం గార్ల కుమార్తె లక్ష్మీప్రసన్న వెడ్స్ మల్లిఖార్జునరావు ల వివాహ వేడుకలో పాల్గొని




నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి,పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,యారవ వెంకటరెడ్డి,చిట్యాల నాగార్జున రెడ్డి,దొడ్డా వెంకటేశ్వర రెడ్డి,ఖాసీం, దబ్బుకోట్టు రోశయ్య, బత్తుల రాములు, బత్తుల నాగయ్య,స్టూడెంట్ విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి, గంజి రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఫీజు పోరును విజయవంతం చేయండి ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా నిర్వహించునున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫీజు పోరుకు సంబందించిన వాల్ పోస్టర్ ను వైసీపీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు గారు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలను నిలిపేశారన్నారు..ఏ ఒక్క తల్లి, తండ్రి పిల్లలను చదివించలేమని



బాధపడకుండా పరిపాలన చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమ్మఒడి,వసతి దీవెన,విద్యాదీవెన పథకాలను క్రమం తప్పకుండా అమలు చేశారన్నారు..చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అంటూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను, విద్యార్థులను మోసం చేశారని మండిపడ్డారు..ఫీజు రీయింబర్స్‌మెంట్,వసతి దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు రూ. 3900 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు,అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనడంతో పాటు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థి విభాగాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ ఏఎంసి చైర్మన్ సాల్మన్ రాజు,మండల కన్వీనర్లు భువనగిరి వెంకటయ్య, గోపవరపు బొర్రారెడ్డి, పాడు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి,జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు షైక్ నాయబ్ రసూల్,సీనియర్ నాయకులు సూరసాని మోహన్ రెడ్డి, కౌన్సిల్లర్లు దాసరి మురళి, పులి శ్రీనివాసరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,మరియు వివిధ అనుబంధ విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,మర్రి రాజు,ఆవుల కృష్ణారెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పరిమి వెంకట్రావు, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, అయిమోలు నాగమణి, కస్తాల బాలాజీ, తూము వెంకట కృష్ణారెడ్డి,గవిరెడ్డి రమణారెడ్డి,గూడూరి అనిల్ యాళ్ల కృష్ణారెడ్డి, కిషోర్, సుబ్బారెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పిల్లి లక్ష్మి నారాయణరెడ్డి,సుబ్బారెడ్డి, నాగరాజు, తిరుపతయ్య, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీటీసీ మూలే నారాయణ రెడ్డి, వి. సుందర్, గంజి రవీందర్ రెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి, రమణారెడ్డి, రమణయ్య, రెక్కల వెంకటేశ్వర రెడ్డి,భాస్కర్, ఎరుకలరెడ్డి, మనోహర్ రెడ్డి, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్,సర్పంచ్ బొట్లా చిరంజీవి, వేసుపోగు గురుప్రసాద్, బైరెడ్డి తిరుపతిరెడ్డి,కాసుల గురవయ్య,షైక్ కాలేషా, శ్యామల సాంభిరెడ్డి, కలికాయ నారాయణ, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ టి. తిరుపతిరెడ్డి, పి నారాయణరెడ్డి, బత్తుల దేవరాజు, ఉడుమల మధుసూదన్ రెడ్డి,మాజీ గోబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను, ఇండ్ల శ్రీకాంత్, కంటూ కేశవ, కత్తి యాదవ్, రేగుల బాలయ్య, పొదిలి చెన్నకేశవులు, సర్పంచ్ చిన్న సుబ్బా రాయుడు, చిన్న మాలకొండయ్య, పరుచూరి రమేష్, సర్పంచ్ గోనా జేమ్స్, ఎంపీటీసీ పాపబత్తిన నాగేశ్వరావు, తోడేటి నాగేశ్వరావు, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు రాచర్ల నరేష్, బచ్చు వెంగాళారావు గుప్తా, పిసివి సుబ్బయ్య, బత్తుల మాలి, సిహెచ్ రమణయ్య మహిళా నాయకులు భారతి, షైక్ షకీలా, సుస్మిత తదితరులు పాల్గొన్నారు..

## : జాన్ పహాడ్ దర్గాలో మొక్కుబడి తీర్చుకున్న హాజీ గౌస్ దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్ శ్రీమతి గుల్జార్ దంపతులు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన జాన్ పహాడ్ లోని హజ్రత్ సయ్యద్ మొహినుద్దీన్ షహిద్, హజ్రత్ సయ్యద్ జాన్ పాక్ షహిద్ ల దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కుబడి తీర్చుకున్నారు. దర్గా ముజావర్లు ఖురాన్ కల్మాలతో ఆశీర్వచనాలు అందజేశారు. జాన్ పహాడ్ దర్గా మొక్కుకున్న కోరికలను తీర్చే దర్గాగా పేరొందిన దర్గా అని, జాన్ పహాడ్ దర్గా దర్శనం అన్ని శుభాలకు సంకేతం అని, ఇక్కడ కందోరి చేసినవారికి ధన లాభాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అని హాజీ గౌస్ తెలిపారు. షేక్ హజరత్, చాంద్ బేగం, సైఫ్, జాస్మిన్, షేక్ రహిమాన్, జరీనా, షేక్ ఖాదర్ మొహిద్దిన్, గులాబ్, మొహమ్మద్ సమియాన్ జాన్ పహాడ్ దర్గాలో దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## విద్యార్థి ఫీజ్ రీఎంబర్స్ మెంట్ పోరు బాట విజయవంతం చెయ్యాలి మాజీ మంత్రి వైఎస్ ఆర్ సిపి పిఎసి సభ్యుడు ఆదిమూలపు సురేష్



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): సింగరాయకొండ లోని తన క్యాంపు కార్యాలయంలో వై ఎస్ ఆర్ సి పి పిలుపు మేరకు ఈ నెల 5 వ తేదీ న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యార్థుల ఫీజ్ రిఎంబర్స్ మెంట్ పోరు బాట పోస్టర్ ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన విద్యార్థి వ్యతిరేక విధానాలు, ఫీజ్ రీఎంబర్స్ మెంట్ అమలు లో జరుగుతున్న కోతలు, కాలయాపన కి నిరసనగా వైఎస్సార్ సీపీ చేపట్టిన పోరు బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని పిలుపు ఇచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలోని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పోరు బాట లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం, సింగరాయకొండ మండల వై ఎస్ ఆర్ సి పి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలను గౌరవించడం అందరి భాధ్యత : ఎక్సైజ్ సిఐ మేడికొండ శివకుమారి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):సమాజంలో మహిళా ప్రాధాన్యత పెరుగుతున్న తరుణం లో ప్రభుత్వం సంకల్పించిన బెటీ సమ్మాన్ అందరి భాధ్యత కావాలని సింగరాయకొండ ఎక్సైజ్ సిఐ మేడికొండ శివకుమారి పిలుపు ఇచ్చారు. శనివారం స్థానిక చైతన్య టెక్నో పాఠశాల చేపట్టిన స్మార్ట్ లివింగ్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ డీన్ శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ శివకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళా గౌరవం తో పాటు బాలిక లను గౌరవించడం ప్రథమ




ప్రాధాన్యంగా అలవర్చుకోవాలని హితవు చెప్పారు. సమాజం లో చోటు చేసుకుంటున్న సంఘటనల పై పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు అవగాహన పొందే విధంగా పాఠశాలల యాజమాన్యాలు, పర్యవేక్షించే పరిపాలన, బోధనా సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ఆమె బేటి సమ్మాన్ ర్యాలీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు, డీన్ శ్రీనివాసులు, పరిపాలన అధికారి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ సమస్యల పై స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరణ

వెలేరుపాడు : : వెలేరుపాడు మండలం లో గల స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఈ నెల అనగా పిబ్రవరి 4 వ తేదీన మంగళ వారం నాడు ఆర్ అండ్ ఆర్ అదిఖారుల సమక్షంలో ఆర్ అండ్ ఆర్ కు సంబదించి అన్ని రకాల సమస్యలు ఉదయం 10, గంటల నుండి మధ్యాహ్నం 2, గంటల వరకు ఆర్ అండ్ ఆర్ పలు సమస్యలు పై పిర్యాదు లు స్వీ కరించ బడును అని స్థానిక వెలేరుపాడు మండల తాసిల్దార్ డి వి వి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## రూ.2,50,000/-రెండు లక్షల యాభై వేల రూపాయల మంజూరి పత్రాన్ని పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి) ఫిబ్రవరి 01 వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ కి చెందిన గంగాధర రావు కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ ఎల్ సి ఓ ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సిఎంఆర్ ఎల్ సి ఓ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని సీఎంఆర్ఎఫ్

శుభోదయం

## సంపాదకీయం

# బడ్జెట్‌లో ఆరోగ్యవిద్యకు ప్రాధాన్యం!

## (విశ్లేషణ)

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దగ్గరికొస్తోంది. వివిధ రంగాలకు సంబంధించి ఆశలు రెక్కలు తొడుగుతున్నాయి. వీటన్నిటిలో ఆరోగ్యవిద్యకు ప్రత్యేకత కల్పించవలసిన అవసరం ఏర్పడుతోంది. యువత సమగ్ర అభివృద్ధి చెందాలంటే పాఠశాల స్థాయినుంచే విద్యా బోధనలో ఆరోగ్య విద్య బోధించేలా పాఠ్యప్రణాళిక తప్పనిసరి చేయడంతోపాటు తగిన నిధులు కేటాయించక తప్పదు. దీనివల్ల ప్రస్తుతం విద్యార్థులను పట్టిపీడిస్తున్న మానసిక, భౌతిక సమస్యలు పరిష్కారం కావడంతోపాటు ఆశావహమైన 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి కూడా దోహదం చేస్తుంది. ఈ నేపథ్యంలో 2025 కేంద్ర బడ్జెట్‌లో తుది మెరుగులు దిద్దుతున్నప్పుడు ఆరోగ్యవిద్యకు అత్యంత ప్రాధాన్యం కల్పించడం చాలా అవసరం. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రస్తుతం 4.5% వరకు ఉన్న పెట్టుబడులు 6% వరకు పెంచడం తప్పనిసరి. దీనితోపాటు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే పాఠశాల స్థాయిలోనే ఆరోగ్యవిద్య బోధించేలా ప్రభుత్వం పాఠ్యప్రణాళికతో పాటు పథకాలను అమలు చేయాలి. ప్రీప్రైమరీ పాఠశాలల్లో 3 నుంచి 4 ఏళ్లలోపు పిల్లల నమోదు 2018 నుంచి 2024 మధ్య కాలంలో 68.1 శాతం నుంచి 75.8 శాతానికి పెరిగినట్టు నివేదికలు వెల్లడించడం సానుకూల పరిణామం. దేశజనాభాలో 40% పైగా పాతికేళ్ల లోపువారే. వీరు ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత ఆర్థిక ప్రగతికి దోహదం చేసినవారవుతారు. విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన విజ్ఞానం, అంతకన్నా వారి ఆరోగ్యకరమైన ప్రవర్తన మరీ ముఖ్యం. మనదేశంలోని విద్యార్థుల్లో 30 నుంచి 40 శాతం మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్యల సవాళ్లను ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 13 నుంచి 17 ఏళ్లలోపు విద్యార్థుల్లో 25% తీవ్రమైన మనోవేదన లేదా నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారని 2007నాటి గ్లోబల్ స్కూల్ హెల్త్ సర్వే వెల్లడించింది. దీనివల్ల వీరు తరచుగా తమ దైనందిన విధులను సరిగ్గా నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడుతోంది. విద్యార్థుల భౌతిక, మానసిక ఆరోగ్యాన్ని విస్మరించడం రేపటి దేశ భవిష్యత్తుకు తీవ్ర పరిణామాలుగా దారితీస్తాయి. ఆరోగ్య విద్య విషయంలో భారత్‌కు మిగతా దేశాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. అమెరికాలో హైస్కూల్ విద్యార్థుల ఆరోగ్య ప్రవర్తనపై ప్రతి రెండేళ్లకొకసారి యూత్ రిస్క్ బిహేవియర్ సర్వే (వైఆర్‌బిఎస్) ద్వారా డేటా సేకరిస్తుంటారు. ఈ డేటా ఆయా విద్యార్థుల వాస్తవ పరిస్థితిని సాక్ష్యాధారాలతో తెలియజేయడమేకాక, దానికి తగ్గట్టు మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించగల విధానాలను అమలు చేయడానికి ఉపయోగపడుతుంది. బ్రిటన్, కెనడా, జపాన్ దేశాలు కూడా ఆరోగ్య విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రాథమిక స్థాయినుంచి విద్యార్థులకు ఆరోగ్య విద్య బోధనాంశంగా అమలు చేస్తున్నాయి. కానీ మనదేశంలో ఈ విషయంలో సమగ్ర విధానం లోపిస్తోంది. విద్యార్థుల మానసిక, భౌతిక ఆరోగ్యానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంతో అవసరమైనా స్కూళ్లలో ఇది కనిపించడంలేదు. జాతీయ విద్యావిధానం2020లో కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్‌ను కాస్త స్పృశించారు తప్ప ఆరోగ్యవిద్య ప్రాధాన్యతకు చోటుదక్కలేదు. ఆరోగ్యవంతమైన సమాజం వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యం బాగా లేకుంటే వారి నుంచి ఉత్పాదకత బాగా తగ్గిపోవడమేకాక, అత్యధిక వైద్య ఖర్చులకే సంపాదన హరించుకుపోయి మొత్తం కుటుంబాన్ని ఆర్థిక సంక్షోభంలో పడేస్తుంది. మనదేశంలో సరాసరి జీవన ప్రమాణం 60 ఏళ్లకు మించిలేదు. చాలా ఆసియా దేశాలకన్నా ఇది తక్కువ. అదే జపాన్‌లో 74 ఏళ్లు, చైనాలో 69 ఏళ్లు, జీవనప్రమాణంగా ఉంటోంది. మనదేశంలో ఆరోగ్యవంతమైన జీవనశైలి తొందరగానే ఆవిరై పోతోంది. జపాన్ వంటి దేశాలు ఆరోగ్యవిద్యను పాఠశాలల్లో పాఠ్యప్రణాళికగా తప్పనిసరిచేశారు. ఆరోగ్యం, పరిశుభ్రత, పౌష్టికాహారం, శారీరక వ్యాయామం ఇవన్నీ వారి సంస్కృతిలో భాగంగా ఉంటున్నాయి. ఈ అలవాట్లలో పిల్లలు పెరుగుతుంటారు. ఫలితంగా ఎక్కువ నాణ్యమైన జీవితం, సుదీర్ఘకాల ఆరోగ్యం తో అక్కడి జనాభా వర్ధిల్లుతోంది. భారత దేశంలో యోగ, ఆయుర్వేద వంటి విలువైన సంప్రదాయాలు సాంస్కృతిక పునాదులుగా ఉంటున్నా శ్రద్ధ చూపించడం లేదు. వీటిని పిల్లలకు తప్పనిసరి చేయడం లేదు. ఏదేమైనా పాఠశాలల్లో ఆరోగ్యవిద్య తప్పనిసరి పాఠ్యాంశంగా అమలు చేస్తే కానీ సత్ఫలితాలు సాధ్యం కావు. ఫిజికల్ ఫిట్‌నెస్, మానసిక ఆరోగ్యస్థితి స్థాపకత, పౌష్టికాహారం, సామాజిక అనుబంధం, సాంకేతిక వినియోగం, తదితర అంశాలతో సమగ్ర విద్యాబోధనను అమలు చేయవలసిన అవసరం ఉంది.విద్యాపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొనడానికి ఇది ఎంతో ముఖ్యం. ఈ మేరకు పాఠ్యప్రణాళికలో ఆచరణాత్మక జీవిత నైపుణ్యాలకు అంటే నిర్ణయాలు తీసుకోవడం, వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్, స్వీయ న్యాయవాదం, ఈ విధమైన అంశాలతో విద్యార్థులను వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలి. ఈమేరకు నిర్మాణాత్మక విధానం అవసరం. మొదట ప్రభుత్వం స్పష్టమైన పనితీరు ప్రమాణాలతో ప్రామాణికమైన ఆరోగ్యవిద్య పాఠ్యప్రణాళికను రూపొందించాలి. విద్యార్థుల పురోగతిని 6, 8, 10 తరగతుల చివరలో సమీక్షించాలి. ఈమేరకు పాఠ్యప్రణాళిక ప్రకారం చక్కగా బోధించడానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కల్పించాలి. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల నూతన ఆవిష్కరణల్లో వనరుల లోపాలు భర్తీ అవుతాయి. ఈ విధమైన ప్రయత్నాలు ప్రధాని మోడీ వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి దోహదపడతాయి. విద్యార్థుల యోగక్షేమాలకు ప్రాధాన్యం ఇస్తూ విజ్ఞానంతోపాటు నైపుణ్యాల్లో ఆరితేరేలా తయారు చేస్తే వ్యక్తిగత జీవితాలను అభివృద్ధి చేయడమే కాకుండా, దేశ ఆర్థిక ప్రగతిని సాధించగలుగుతాం.

# ఏపీ రాజకీయాల్లో దుమ్ముదుమారం..

# పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణకు ఆదేశం..



వరుస కేసులు.. ఆరోపణలు.. అనుచరుల అరెస్ట్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. వైసీపీ సీనియర్ నేత, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే.. ఇసుక దోపిడీ, ఎర్రచందనం అక్రమ రవాణా, మదనపల్లె ఫైల్స్ దహనం వంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు..పెద్దిరెడ్డి. ఇప్పుడు తాజాగా పెద్దిరెడ్డిని..భూ ఆక్రమణల ఆరోపణలు చుట్టుముట్టాయి. పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంలోని పులిచర్ల మండలం మంగళంపేటలో 70ఎకరాలకు పైగా అటవీ భూములు ఆక్రమించి.. ఎస్టేట్ నిర్మించారనేది పెద్దిరెడ్డిపై వచ్చిన ఆరోపణలు. మంగళంపేట రెవెన్యూ గ్రామానికి చెందిన భూ రికార్డుల్లోని వివరాల ప్రకారం.. పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూములను అన్యాక్రాంతం చేసిందని ప్రభుత్వం భావిస్తోంది. ఫెయిర్ అడంగల్ రికార్డు, ఎఫ్‌ఎంబిలో ఉన్న దానికన్నా వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో అదనంగా భూములున్నట్లు ప్రాథమికంగా గుర్తించిన ప్రభుత్వం ఈ వ్యవహారంపై సమగ్ర విచారణకు ఆదేశించింది.

కలెక్టర్, జిల్లా ఎస్పీ, అనంతపురం రేంజ్ ఫారెస్ట్ కన్జర్వేటర్‌తో కమిటీ

పెద్దిరెడ్డిపై వచ్చిన భూ ఆక్రమణలపై విచారించేందుకు..చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ, అనంతపురం రేంజ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ యశోదబాయిలతో కమిటీని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలతో ప్రాథమిక ఆధారాలతో నివేదిక సిద్ధం చేస్తున్నారు కలెక్టర్. మరోవైపు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మంగళం పేట రెవెన్యూ రికార్డులను కలెక్టరేట్‌కు తరలించారు..పులిచెర్ల తహశీల్దార్ జయసింహ. అయితే ప్రభుత్వం తనపై కక్షపూరితంగానే కేసులు పెడుతోందని ఆరోపిస్తున్నారు పెద్దిరెడ్డి. మంగళంపేటలో ఒక్క ఎకరా అటవీ భూమిని కూడా తాను ఆక్రమించుకోలేదన్న పెద్దిరెడ్డి..25 ఏళ్లుగా ఆ భూములు తన ఆధీనంలోనే ఉన్నాయంటున్నారు. ఈ భూముల వ్యవహారంపై గతంలోనూ విచారణ జరిపి అటవీ భూములు లేవని తేల్చారని చెబుతున్నారు పెద్దిరెడ్డి. తాను ఎలాంటి వాడినో చిత్తూరు జిల్లా ప్రజలతో పాటు చంద్రబాబుకు కూడా తెలుసన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటాను తప్ప పారిపోయే ప్రసక్తే లేదని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయని చంద్రబాబు ప్రభుత్వం.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు..వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి. తమ కుటుంబం కొనుగోలు చేసింది అటవీ భూమి కాదని గతంలోనే కేంద్రం చెప్పిందన్నారు. తమపై కక్ష సాధింపులో భాగంగానే విచారణకు ఆదేశించారని ఆరోపించారు..మిథున్‌రెడ్డి. అయితే పెద్దిరెడ్డి వాదనను తప్పుపడుతున్నారు..టీడీపీ నేతలు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చిత్తూరు జిల్లాలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను పెద్దిరెడ్డి కొట్టేశారని ఆరోపిస్తున్నారు..టీడీపీ నేతలు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రజల భూములను పెద్దిరెడ్డి లాక్కున్నారని ఆరోపించిన పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లాబాబు..ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ మాజీమంత్రి భూ కబ్జాల బాగోతాన్ని కమిటీ బయట పెడుతుందని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు తండ్రీ, కొడుకులు పెద్ద ఎత్తున భూ కబ్జాలు, దందాలు చేశారని ఆరోపించారు..మంత్రి రాంప్రసాద్‌రెడ్డి. మంగళంపేటలో అటవీ భూములను ఆక్రమించి ఎస్టేట్ కట్టుకున్నారన్నారు. పెద్దిరెడ్డికి 26 ఎకరాల భూమి ఉంటే.. 100 ఎకరాల్లో ఎస్టేట్ కట్టారన్నారు. అలాగే మదనపల్లిలో ఐదు ఎకరాల చెరువును ఆక్రమించారనీ..తిరుపతిలో మఠం భూములు కబ్జా చేసి కల్యాణమండపం నిర్మించారని ఆరోపించారు. ఐదేళ్లపాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలు చేసిన పెద్దిరెడ్డి.. ఇప్పుడు తనకేం తెలియదంటే పోతుందా అని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. పుంగనూరులో ఓటర్ల లిస్ట్ కంటే పెద్దిరెడ్డి చేసిన పాపాల లిస్టే పెద్దగా ఉంటుందన్నారు..టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ. పెద్దిరెడ్డి 75 ఎకరాల ఫారెస్ట్ భూమిని ఆక్రమించుకోవడమే కాక దర్జాగా అడవిలోకి రోడ్డు వేసుకొని ప్యాలెస్ కట్టుకున్నారు%ॆ% అనూరాధ మరోవైపు టీడీపీ నేతలు అబద్ధాన్ని నిజం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు..వైసీపీ నేతలు. అరాచకాలు, ఆక్రమణలకు పెద్దిరెడ్డి వ్యతిరేకమని..తనపై వచ్చిన ఆరోపణల నుండి కడిగిన ముత్యంలా పెద్దిరెడ్డి బయటకు వస్తారని భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

సర్వే నంబరు 295, 296లలో ఎంత భూమి ఉంది?

పెద్దిరెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ఓ వైపు అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంటే..మరోవైపు ప్రభుత్వం నియమించిన కమిటీ మాత్రం వాస్తవాలను వెలికి తీసేప్రయత్నం మొదలుపెట్టింది. సర్వే నంబరు 295, 296లలో ఎంత భూమి ఉంది? పాత అడంగల్‌లో ఎవరి పేరు ఉంది? పెద్దిరెడ్డి, ఆయన కుటుంబీకుల పేర్లపైకి ఎలా వచ్చింది? అనే వివరాలను కలెక్టర్ ఆరాతీశారు. ఈ వారంలో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి తుది నివేదిక ఇవ్వనున్నారు..సంయుక్త కమిటీలోని అధికారులు. దీంతో వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం కనిపిస్తోంది.

# పోలింగ్‌కు 5రోజుల ముందు కేజ్రీవాల్‌కు బిగ్ షాక్..

# 7మంది ఎమ్మెల్యేల రాజీనామా!



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరుసగా పార్టీని వీడుతున్నారు ఆప్ ఎమ్మెల్యేలు. శుక్రవారం (జనవరి 31) ఒక్కరోజే ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎమ్మెల్యేలందరి టిక్కెట్లను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు ఐదు రోజుల ముందు త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ కుమార్, మెహ్రౌలీ ఎమ్మెల్యే నరేష్ యాదవ్, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్ లాల్, పాలెం ఎమ్మెల్యే భావన గౌర్, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి ఆప్‌కి గుడ్ బై చెప్పారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారందరికీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రద్దు చేసింది. కాగా, వీరితో పాటు బిజ్వాసన్ నుండి బిఎస్ జూన్, ఆదర్శ్ నగర్ నుండి పవన్ శర్మ కూడా రాజీనామా చేశారు. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలుః భావనా ??గౌర్ %–% పాలం నరేష్ యాదవ్ %–% మెహ్రౌలీ రాజేష్ రిషి %–% జనక్‌పురి మదన్ లాల్ %–% కస్తూర్బా నగర్ రోహిత్ మెహ్రౌలియా %–% త్రిలోక్‌పురి %దీ ూ% జూన్ %–% బిజ్వాసన్ పవన్ శర్మ %–% ఆదర్శ్ నగర్‌రోహిత్ కుమార్ తన రాజీనామా లేఖలో అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. "మీ మాటలు నమ్మి, నా సంఘం ఏకపక్షంగా మీకు మద్దతు ఇచ్చింది. దాని ఆధారంగా ఢిల్లీలో మూడుసార్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇంత జరిగినా కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలకలేదు. 20 ఏళ్లుగా పచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. నా సొసైటీని రాజకీయ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారు." అంటూ కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రాజీనామా లేఖను వెల్లడించారు. మదన్‌లాల్ అసెంబ్లీ స్పీకర్ రామ్‌నివాస్ గోయల్‌కు రాసిన లేఖలో, "నేను ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.. మీపైనా, పార్టీపైనా నాకు నమ్మకం పోయింది" అని కేజ్రీవాల్ లేఖలో భావన గౌర్ రాశారు. జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి కూడా ఆప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన రాజీనామా లేఖలో ఇలా రాశారు, "అన్నా హజారే ఉద్యమం నుండి పుట్టి, ఢిల్లీని అవినీతి రహితంగా మార్చడానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతితో నిండిన పార్టీగా మారింది. అందుకు నేను చాలా బాధపడుతున్నాను. బరువెక్కిన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నాను." అంటూ రాసుకొచ్చారు. నరేష్ యాదవ్ తన రాజీనామా లేఖలో "నేను నిజాయితీ రాజకీయాల కోసమే ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాను, కానీ నేడు నిజాయితీ ఎక్కడా కనిపించడం లేదు" అని రాశారు." మెహ్రౌలీలో 100 శాతం నిజాయితీతో పనిచేశాను. ఆప్ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని ఢిల్లీ ప్రజలకు తెలుసు." అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# త్రివేణి సంగమంలో

# కోట్లాది మంది పర్యాటకుల సందర్శన..!



భారత టూరిజం మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ మహాకుంభమేళాకు సంబంధించి ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని మహాకుంభమేళాకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య 3 మిలియన్లకు చేరుకోవచ్చని భారత ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనాను ఇచ్చేందుకు కారణం విదేశీ పర్యాటకుల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన. మునుపటి అంచనాలో మహాకుంభమేళాకు సుమారు 1.5 మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని భావించారు. కానీ ఈసారి వచ్చిన అద్భుతమైన స్పందన పర్యాటకుల ప్రవాహాన్ని చూసిన తర్వాత ప్రభుత్వం ఈ అంచనాను రివైజ్ చేసింది. ప్రస్తుతం విదేశీ పర్యాటకుల సంఖ్య 3 మిలియన్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు.

గజేంద్ర సింగ్ షెఖావత్ ఈ విషయాన్ని ఒక టూరిజం ట్రేడ్ షోలో తెలిపారు. ఈ ఏడాది మహాకుంభమేళా 45 రోజుల పాటు జరుగుతోంది. 17వ రోజున 170 మిలియన్ల మంది పర్యాటకులు ప్రియాగ్రాజ్‌లోని త్రివేణి సంగమాన్ని సందర్శించారు. ఈ మేళా మరింత ప్రత్యేకంగా ఉంటుంది. ఎందుకంటే ఈ ఏడాది ఖగోళ శాస్త్రం ప్రకారం 144 సంవత్సరాల క్రితం అంగీకరించిన నక్షత్రాల దర్శనం జరిగింది. ఇది ఒక విశేష అంశంగా చెప్పబడింది.

ఈ మహాకుంభమేళా మొత్తం 45 కోట్ల మంది పర్యాటకులను ఆకర్షించవచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. 2019లో 25 కోట్ల మంది ప్రజలు మహాకుంభమేళాకు హాజరయ్యారు. కానీ ఈసారి అంచనా ప్రకారం.. మహాకుంభమేళా మరింత ఎక్కువ మందిని ఆకర్షించి ప్రపంచంలోని ఇతర పెద్ద అంతర్జాతీయ ఈవెంట్లను మించిపోయే అవకాశం ఉంది.మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ ఒక ముఖ్యమైన విషయాన్ని తెలిపారు. 2023లో విదేశీ పర్యాటకుల ద్వారా సుమారు రూ. 2.3 లక్షల కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఇది కోవిడ్-19 మహమ్మారి ముందు వచ్చిన ఆదాయ స్థాయిలకు దగ్గరగా ఉంది.భారత దేశ టూరిజం రంగం గురించి మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ మరొక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఈ రంగం వచ్చే కొన్ని దశాబ్దాలలో 20 శాతం వార్షిక వృద్ధితో అభివృద్ధి చెందనుందని అన్నారు. ఇది దేశంలో మధ్యతరగతి వర్గం పెరుగుదల, అదనపు ఆదాయం కారణంగా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ వృద్ధి భారత్‌ను ఒక గమ్యస్థానంగా మాత్రమే కాకుండా ఒక పెద్ద పర్యాటక మార్కెట్‌గా కూడా పరిగణించవచ్చని మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం కొన్ని ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి ఇతర ప్రత్యామ్నాయ ప్రదేశాలను ప్రోత్సహించడానికి కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. భారత దేశం పర్యాటకులకు అద్భుతమైన గమ్యస్థానంగా మారుతుంది. మహాకుంభమేళా అందులో ముఖ్యమైన భాగం. ఇది విదేశీ పర్యాటకులకు భారతీయ సంస్కృతి, ధార్మిక ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి గొప్ప అవకాశం ఇచ్చింది.

## రైల్వే బడ్జెట్ రూ. 2.65 లక్షల కోట్లు..
## సామాన్య ప్రయాణీకుల కోసం కీలక ప్రకటన




న్యూఢిల్లీ,: ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు గరిష్ఠ స్థాయిలో వరుసగా 8వ సారి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో శనివారంనాడు ప్రవేశపెట్టారు. అయితే రైల్వే శాఖకు సంబంధించి ఎలాంటి కీలక ప్రకటనలు చేయలేదు. వార్షిక బడ్జెట్ 2025లో వరుసగా రెండో ఏడాది రైల్వే శాఖకు రూ.2,65,200 కోట్లు కేటాయించారు. రైల్వే కేటాయింపుల్లో భద్రత, ఎలక్ట్రిఫికేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైల్వే బడ్జెట్‌లో 66 వేల కోట్ల రూపాయలను పెన్షన్ ఫండ్‌కు కేటాయించగా.. కొత్త లైన్లు వేయడానికి రూ.32,235 కోట్లు వెచ్చించనున్నారు. లైన్ల డబ్లింగ్ కోసం రూ.32,000 కోట్లు, గేజ్ లైన్లుగా మార్చేందుకు రూ.4,550 కోట్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. విద్యుత్ లైన్లకు రూ.6,150 కోట్లు, సిబ్బంది సంక్షేమానికి రూ.833 కోట్లు కేటాయించారు. రైల్వే సిబ్బంది శిక్షణ నిమిత్తం రూ.301 కోట్లు వెచ్చించనున్నారు. అదే సమయంలో రైల్వే సేఫ్టీ ఫండ్‌కు రూ.45 వేల కోట్లు కేటాయించనున్నారు. సామాన్య రైల్వే ప్రయాణీకులకు మేలు కలిగే కీలక అంశాలు బడ్జెట్‌లో ఉన్నాయి. 17,500 నాన్ ఏసీ, స్లీపర్ కోచ్‌లను తయారు చేయనున్నట్లు బడ్జెట్‌లో తెలిపారు.

ప్రస్తావన లేని కవచ్ కొత్త వెర్షన్

రైల్వే ప్రమాదాలను తగ్గించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీని కింద దేశంలోని ప్రధాన రైల్వే మార్గాల్లో కవచ్ అప్‌గ్రేడ్ వెర్షన్ 4.0 ను ఇన్‌స్టాల్ చేసే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కవచ్ కొత్త వెర్షన్ రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తో ఇటీవల ఆమోదించబడింది. అయితే బడ్జెట్‌లో దీనికి సంబంధించి ఎలాంటి కొత్త ప్రకటన చేయలేదు. దీనికి బదులుగా మునుపటి ప్రకటనలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టింది. రైల్వే మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం మేరకు భారతీయ రైల్వేలు అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఢిల్లీ-ముంబై మరియు ఢిల్లీ-కోల్‌కతా ఉన్నాయి. ఈ రెండు మార్గాల్లో కవచ్ కొత్త వెర్షన్‌కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా ముంబై-చెన్నై, చెన్నై-కోల్‌కతా మార్గాల్లో కూడా కవచాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ విధంగా మొత్తం దాదాపు 9 వేల కి.మీ పొడవునా ట్రాక్‌ను కచావ్‌తో అమర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

రైల్వే కేటాయింపులు పెంచాలని వినతి..

రైల్వే బడ్జెట్ కేటాయింపులు ఈ సారి గత బడ్జెట్ కంటే 20 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. అయితే కేటాయింపులను యధాతథంగా కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైల్వే అంచనాల ప్రకారం గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఇప్పటి వరకు 80 శాతం రైల్వే శాఖ ఖర్చు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు రూ.2 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని రైల్వే శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

## తెలంగాణకు అన్యాయం..
## బడ్జెట్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైర్.. బీజేపీ కౌంటర్..




బడ్జెట్‌పై తెలంగాణలో మిశ్రమ స్పందన వచ్చింది. తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడంపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు బీజేపీని కార్నర్ చేస్తూ విమర్శలు చేస్తుంటే.. వాటిని తిప్పి కొడుతున్నారు కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు. ఇది ప్రజారంజక బడ్జెట్ అన్నారు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ. ఇన్‌కమ్ టాక్స్ రూ.12 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడంతో పాటు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామన్నారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసే డ్రీమ్ బడ్జెట్ ఇది అన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేశారని, సంక్షేమ పథకాలకు నిధులు పెంచడం అభినందనీయం అన్నారు కిషన్ రెడ్డి. దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ ఇది అన్నారు మరో కేంద్రమంత్రి బండి సంజయ్. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలంటూ బండి సంజయ్ సూచించారు.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. నిర్మలా సీతారామన్ తెలుగు కోడలు అయి ఉండి.. తెలంగాణపై ప్రేమ చూపలేదని విమర్శించారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చిందని చెప్పారు. బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. తెలంగాణ కేంద్రమంత్రులు కోతలే కానీ.. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేలా బడ్జెట్ ఉందన్నారు పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్. సంక్షేమ రాజ్యాన్ని పన్నుల రాజ్యంగా మార్చారని ఆరోపించారు.

బిహార్ బడ్జెట్‌లా ఉంది..

ఇది బిహార్ బడ్జెట్‌లా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. తెలంగాణకు బడ్జెట్‌లో మొండిచేయి చూపారని విమర్శించారు. రాజకీయ అవసరాల కోసమే బడ్జెట్ ఉపయోగించుకున్నారని, ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమా అని ప్రశ్నించారు హరీష్‌రావు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ
## బిహార్‌కు వరాల జల్లు.. భారీగా కేటాయింపులు..



దేశంలో కొత్తగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకొస్తున్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా దేశంలో వెనుకబడిన వంద జిల్లాల్లో వ్యవసాయ రంగ ప్రోత్సాహానికి ఉపయోగపడుతుందని చెప్పారు. కోటి 70లక్షల మంది గ్రామీణ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు నిర్మలాసీతారామన్. దేశంలో 10 విస్తృత రంగాలపై కేంద్రం దృష్టి సారిస్తుందన్నారు. వీటి ద్వారా వ్యవసాయ వృద్ధితోపాటు ఉత్పదకత పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయం, %మీవీజు%, పెట్టుబడులు, ఎగుమతి రంగాలను పవర్‌ఫుల్ ఇంజిన్లుగా అభివర్ణించారు నిర్మలాసీతారామన్. వీటి ద్వారా వికసిత్ భారత్‌ను సాధిస్తామన్నారు. ఎడిబుల్ ఆయిల్ సీడ్స్ కోసం జాతీయ మిషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించారు నిర్మలాసీతారామన్. ఎడిబుల్ ఆయిల్స్, పప్పులు ద్వారా స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కాగా.. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌కు కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు ప్రకటించింది. కేంద్ర బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేశారు. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు నిర్మలా సీతారామన్.. దీనిద్వారా.. బీహార్ రైతులకు భారీగా లబ్ధి చేకూరనుంది. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక చేపట్టామని.. %××% పాట్నాను విస్తరిస్తామని తెలిపారు. బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల నిర్మాణం.. ఇందులో భాగంగా పాట్నా ఎయిర్‌పోర్టు విస్తరణ.. వెస్టర్న్ కోసి ప్రాజెక్టుకు మంజూరు.. బిహార్ మిథిలాంచల్ ప్రాంతంలో కొత్తగా రేవు ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంది.. మొత్తం 243 నియోజకవర్గాలకు అక్టోబర్ లేదా నవంబర్ 2025లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి..

### ఏపీని ఎందుకు పట్టించుకోలేదన్న కాంగ్రెస్

బీహార్‌కు వరాల జల్లుపై ప్రతిపక్ష కాంగ్రెస్ స్పందించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికలు జరగనున్నందున కేంద్రం బీహార్‌కు వరాలు ఇవ్వడం సహజమేనని.. అయితే ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు దారుణంగా విస్మరించారంటూ ప్రశ్నించారు. "బీహార్‌లో ప్రకటనల బొనాంజా వచ్చినట్లు కనిపిస్తోంది. ఏడాది తర్వాత అక్కడ ఎన్నికలు జరగనున్నాయి కనుక ఇది సహజం. అయితే ఎన్‌డిఏలోని మరో మూలస్థంభమైన ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు ఇంత దారుణంగా విస్మరించారు?" %-% అంటూ జైరామ్ రమేష్ పేర్కొన్నారు.

# బడ్జెట్‌ను సమర్పించే అవకాశం దక్కని ఆర్థిక మంత్రులు ఎవరో తెలుసా?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు అంటే శనివారం (1 ఫిబ్రవరి 2025) వరుసగా 8వసారి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించి రికార్డు సృష్టించబోతున్నారు. సాధారణ బడ్జెట్‌లో బలహీనపడుతున్న ఆర్థిక వృద్ధికి తోడ్పాటునందించేందుకు, ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భారత చరిత్రలో ఇద్దరు ఆర్థిక మంత్రులకు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే అవకాశమే దక్కలేదు.

క్షితిజ్ చంద్ర నియోగి

స్వతంత్ర భారతదేశ చరిత్రలో, క్షితిజ్ చంద్ర నియోగి (కెసి నియోగి), హేమవతి నందన్ బహుగుణ (హెచ్ఎన్ బహుగుణ) ఆర్థిక మంత్రులుగా ఉన్నప్పటికీ జాతీయ బడ్జెట్‌ను సమర్పించలేకపోయారు. 1949 సంవత్సరం అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో కెసి నియోగి తాత్కాలిక ఆర్థిక మంత్రిగా నియమితులయ్యారు. అతను సుప్రసిద్ధ ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్‌గా పనిచేశారు. ఆర్థిక మంత్రిగా కేసీ నియోగి పదవీ కాలం కేవలం 35 రోజులు మాత్రమే కావడంతో బడ్జెట్‌ను సమర్పించలేకపోయారు. అయినప్పటికీ, అతను ఆర్థిక విధానాలలో స్థిరత్వాన్ని తీసుకురావడానికి, స్వతంత్ర భారతదేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను అందించడానికి కృషి చేశారు.

హేమవతి నందన్ బహుగుణ

కెసి నియోగి తర్వాత, జాన్ మథాయ్ 1950లో ఆర్థిక మంత్రిగా స్వతంత్ర భారతదేశం మొదటి బడ్జెట్‌ను సమర్పించారు. మరో ఆర్థిక మంత్రి హెచ్.ఎన్. బహుగుణ కూడా భారతదేశ బడ్జెట్‌ను సమర్పించలేకపోయారు. 1979లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కొంతకాలం తర్వాత రాజకీయ గందరగోళం కారణంగా రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం కూడా ఐదున్నర నెలలు మాత్రమే. ఈ క్రమంలోనే బహుగుణకు జాతీయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం దక్కలేదు. నిర్మలా సీతారామన్ 2019లో భారతదేశానికి మొదటి





పూర్తికాల మహిళా ఆర్థిక మంత్రిగా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏడు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. కాగా, స్వతంత్ర భారతదేశంలో మొదటి సాధారణ బడ్జెట్‌ను నవంబర్ 26, 1947 న దేశ మొదటి ఆర్థిక మంత్రి ఆర్‌కె షణ్ముఖం చెట్టి సమర్పించారు. మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, మొరార్జీ దేశాయ్ ఆ తరువాత లాల్ బహదూర్ శాస్త్రి హయాంలో ఆర్థిక మంత్రిగా మొత్తం 10 బడ్జెట్‌లను సమర్పించారు.

సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం ఎవరిది..?

నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2020న రెండు గంటల 40 నిమిషాల పాటు సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగం చేశారు. 1977లో హిరూభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం 800 పదాలను మాత్రమే కలిగి ఉన్న అతి చిన్న ప్రసంగం. గతంలో ఫిబ్రవరి చివరి రోజు సాయంత్రం 5 గంటలకు బడ్జెట్‌ను సమర్పించడం ఆనవాయితీ. 1999 సంవత్సరంలో దీని సమయం మారింది. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సింగ్ ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను సమర్పించారు. అప్పటి నుంచి ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను సమర్పిస్తున్నారు. దీని తర్వాత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో 2017లో బడ్జెట్‌ను సమర్పించే తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. తద్వారా ప్రభుత్వం మార్చి చివరి నాటికి పార్లమెంటు ఆమోద ప్రక్రియను పూర్తి చేస్తుంది.

# బడ్జెట్‌లో రైతాంగానికి తీపికబురు..
# కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎవరికి లాభం..?




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల్ సీతారామన్ 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో పలు కీలక ప్రకటనలు చేశారు. ముఖ్యంగా వేతన జీవులకు పెద్ద ఊరట కల్పించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపుతో పాటు, వృద్ధులకు కూడా పన్ను రిటర్న్‌ల దాఖలులో మినహాయింపు ఇచ్చారు. వీటన్నింటి మధ్య, వ్యవసాయ దేశంలోని అన్నదాతలకు పెద్ద బహుమతి అందించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచారు. బడ్జెట్ ప్రారంభంలో ఆర్థిక మంత్రి రైతుల కోసం ప్రధాన మంత్రి ధనధాన్య యోజనను ప్రకటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో యావత్ దేశంలోని రైతులకు మేలు జరగనుంది. కొత్త పథకాలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు తెచ్చాయి. క్రెడిట్ కార్డు పరిమితిని పెంచడం వల్ల 7.7 కోట్ల మంది రైతులకు సహాయం అవుతుంది. ఈ క్రెడిట్ కార్డు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. దీని కారణంగా ఇప్పుడు వివాహ సహాయ పథకం పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెరిగింది. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 7.7 కోట్ల మంది రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు తక్కువ సమయంలో రుణ సౌకర్యం లభిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత పనుల కోసం రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇందులో రైతులకు 2 శాతం వడ్డీ రాయితీ, 3 శాతం ముందస్తు చెల్లింపు ప్రోత్సాహకం ఉన్నాయి. రైతులు ప్రతి సంవత్సరం రాయితీపై రుణాలు పొందగలుగుతారు. 2012 సంవత్సరంలో, ఎలక్ట్రానిక్ కిసాన్ క్రెడిట్ కార్డ్‌ను సరళీకృతం చేయడానికి, జారీ చేయడానికి ఇది సవరించడం జరిగింది బడ్జెట్ ప్రకటనతో, రుణగ్రహీత రైతులు, రుణాలు ఇచ్చే స్వావలంబన కలిగిన రైతులు, మౌఖిక కౌలుదారులు, వాటా పంట రైతులు అర్హులైన కేటగిరీ కిందకు వస్తారు. ఇది కాకుండా, %హా౨+% అంటే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, %జీా+% అంటే జాయింట్ లయబిలిటీ గ్రూప్, ఇందులో అద్దెదారులు. షేర్ క్రాపర్లు కూడా ఈ పథకం పరిధిలోకి వస్తారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే, ఇన్‌పుట్ డీలర్‌లతో అతుకులు లేని లావాదేవీలలో రైతులకు మరింత సహాయం చేస్తుంది. వారు తమ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలలో విక్రయించినప్పుడు, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుపై అతి తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందజేస్తారు. ఈ రుణం రైతులకు వ్యవసాయం కోసం అందజేస్తారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయానికి %ణూ్రా% కొనుగోలు చేయడానికి %ఖజజ% పరిమితిని ఉపయోగించవచ్చు. దేశంలో ఎక్కువగా చిన్న రైతులు ఉన్నారు. వ్యవసాయానికి తగినంత డబ్బు లేక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే..! అందుకే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కేసీసీ పథకాన్ని ప్రారంభించింది. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం సుమారు 26 సంవత్సరాల క్రితం 1998 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కింద, వ్యవసాయం, సంబంధిత పనులు చేసే రైతులకు 9 శాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు అందిస్తారు. ఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే, ప్రభుత్వం రుణంపై వసూలు చేసే వడ్డీపై 2 శాతం రాయితీని కూడా ఇస్తుంది. అదే సమయంలో, మొత్తం రుణాన్ని సకాలంలో చెల్లించే రైతులకు ప్రోత్సాహకంగా మరో 3 శాతం రాయితీ ఇస్తారు. అంటే ఈ రుణాన్ని రైతులకు కేవలం 4 శాతం వార్షిక వడ్డీకే అందజేస్తారు. జూన్ 30, 2023 నాటికి, అటువంటి రుణాలు తీసుకున్న వారి సంఖ్య 7.4 కోట్లకు పైగా ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8.9 లక్షల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి.

# కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. : కేటీఆర్

వికారాబాద్ : కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు.. ఇక ఆగుతలేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.

ఆఖరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదు

పదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్లాం. రైతుబంధు లాంటి కార్యక్రమం దేశంలో ఎవరూ అమలు చయలేదు. ఓట్ల కోసం మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ.. రూ. 73 వేల కోట్లు రైతు బంధురూపంలో, రూ. 28 వేల కోట్లు రుణమాఫీ రెండు దఫాలుగా చేశాం. నాట్లేసే సమయంలో రైతుబంధు నిధులు వేసేటోళ్లం. అప్పుడు టింగ్ టింగ్ మని చప్పుడు వచ్చేది.. ఇప్పుడు టకీటకీ అని వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నడు. కానీ పైసలు ఎవరికీ పడలేదు. తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు, ఆఖరికి సఫాయి సిబ్బందికి పైసలు పడట్లేదు అని కేటీఆర్ తెలిపారు.

రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు

రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు. కానీ మనకు సంస్కారం ఉంది కాబట్టి ఆయనలా మాట్లాడం. కేసీఆర్ నువ్వ



కొట్టుడు కాదు.. కట్టె లేకుండా నిలబడు అంటున్నడు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ నిలబడడం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశం ముందు సమున్నంగా నిలబెట్టిండు.. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడుతడు.. రేవంత్ రెడ్డి కమిషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపు దమ్ముంటే అని కేటీఆర్ సవాల్ విసిరారు.

### కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు..

కేసీఆర్ కొడితే ఎట్ల ఉంటదో.. నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు తల్లిని అడుగు. కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు. కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేదు. నీ కంటే ముందు చాలా మంది సీఎంలుగా చేశారు. కేసీఆర్ పేరును నీవు కాదు కదా.. కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం ఈ రాష్ట్రం ఎవరు తెచ్చారంటే కేసీఆర్ అంటరు. తిట్ల పురాణం బంద్ చేయ్.. హానీమూన్ పీరియడ్ కూడా అయిపోయింది. కొత్తగా రేవంత్ రెడ్డి సీఎం అయిండు కాబట్టి ఏమన్న చేస్తడోమే అనుకున్నాం.. కానీ ఏం చేయలేదు. ఇక సినిమా ఉన్నది ముంగిట. కేసీఆర్ అసెంబ్లీకి రా అంటున్నడు రేవంత్ రెడ్డి. నీకు దమ్ముంటే లగచర్లకు రా.. నీ సంగతి ఏంటో చెప్తరు.. సెక్యూరిటీ లేకుండా రా.. నీవు వస్తవో రావో తెలియదు కానీ త్వరలోనే పక్కా కొడంగల్‌కు దండయాత్రలా వస్తాం. భాజప్తా పోయి కొడంగల్‌లో మీటింగ్ పెడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.